

# దళిత సాధికారత

DBRC News Letter

DALIT BAHUJAN RESOURCE CENTRE

July, 2022 to March, 2023 | For private circulation only | Volume - 7 • Issue - 13




# ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టానికి 10 సంవత్సరాల కాల పరిమితిని తొలగించాలి

- డా॥ గుండిమెడ సాంబయ్య,
ఆచార్యులు, అజీంప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం

**ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికా చట్టానికి 10 సంవత్సరాల కాల పరిమితిని తొలగించి చట్టం పేరును ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి చట్టంగా మార్చాలని అజీం ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయ ఆచార్యులు డా॥ గుండిమెడ సాంబయ్య ప్రభుత్వానికి సూచించారు. చట్టానికి విధించిన కాల పరిమితి 2023తో ముగుస్తుంది. అయితే చట్టం ఆశించిన వేగవంతమైన అభివృద్ధి దళిత, గిరిజనుల్లో ఈ 10 సంవత్సరాల కాలంలో రానందున చట్టాన్ని కొనసాగించవలసిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు.**

సాంబయ్య మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో గత 8 సం॥ల కాలంలో వేల కోట్ల రూపాయలు దళిత ఆదివాసీల అభివృద్ధికి కేటాయించామని, అవి ఖర్చు చేయడంలో లోపభూయిష్టాల వల్ల అనుకున్నంత మేర అభివృద్ధి జరగలేదని అభిప్రాయపడ్డారు. సంక్షేమ పథకాల పేరుతో ఖర్చు చేసిన డబ్బు, ఎస్సీ, ఎస్టీల కుటుంబ జీవన స్థితిగతులను మార్చలేకపోయాయని, భవిష్యత్తులో ఈ చట్టంను కొనసాగించి సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాద. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి - డా॥ బి. ఆర్. అంబేద్కర్






చట్ట లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు పథకాల రూపకల్ప చేయకుండా అత్యధిక నిధులను పేదలందరికి వర్తించేలా సాధారణ పథకాలకు కేటాయించడం సరికాదని ఆయన అన్నారు. దళిత-గిరిజనులకు సమాజంలోని ఇతర వర్గాల మధ్యనున్న అభివృద్ధిలో వ్యత్యాసాలు తొలగిపోవాలంటే ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ బడ్జెట్‌లో కనీసం 50శాతం నిధులు ఆయా వర్గాల ప్రత్యేక అభివృద్ధి పథకాలకు కేటాయించి ఖర్చు చేయాలని ఆయన కోరారు.

**దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ** ఉప ప్రణాళిక చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి 2023 సంవత్సరం డిసెంబర్ 4వ తేదీ నాటికి 10 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా చట్టం అమలు చేసిన విధానంపై వాస్తవపత్రాన్ని (ఫ్యాక్ట్ షీట్)ను విడుదల చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఉప ప్రణాళిక చట్టం ప్రకారం 2014 నుండి 2022 వరకు కేటాయించి ఖర్చుపెట్టిన నిధులు, వాటివలన గిరిజనుల జీవితాల్లో సంభవించిన మార్పులపై శ్వేతపత్రాన్ని విడుదలచేసి రాబోవు అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని ప్రభుత్వాన్ని కోరారు. **దళిత మానవ హక్కుల ప్రచారోద్యమ జాతీయ కన్వీనర్ ఎన్. పాల్‌దివాకర్ మాట్లాడుతూ** ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో ఎక్కువ శాతం పరోక్ష పన్నుల ద్వారానే అని, వాటిలో దళిత గిరిజనులకు వాటా వుందని వివరించారు. కె.వి.పి.ఎస్. రాష్ట్ర కార్యదర్శి అంఁద్ర మాల్యాద్రి మాట్లాడుతూ, దాదాపు 10 సం॥ల సమిష్టి కృషి వల్ల ఉప ప్రణాళిక చట్టం వచ్చిందని, అలా వచ్చిన చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రభుత్వాలు విజయం సాధించలేకపోయాయని, ఉప ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసినట్లయితే దళిత ఆదివాసీలు అభివృద్ధి చెందేవారని అభిప్రాయపడ్డారు. నవ్యాంధ్రప్రదేశ్ 2014-2021 సంవత్సర కాలంలో సబ్‌ప్లాన్ కేటాయింపులు, ఖర్చులపై డా॥ జి. ఉమామహేశ్వరరావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

ఈ కార్యక్రమంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర కన్వీనర్ పి. చిట్టిబాబు, డా॥ బి. రమణమూర్తి, చుక్కా శామ్యూల్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సదస్సులో రాష్ట్రంలోని 10 జిల్లాల నుండి 145 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ★


కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం - డా॥ బి.ఆర్. అంబేద్కర్




## ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని బలపరచేందుకు తీసుకొనవలసిన చర్యలు

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ (ప్రణాళిక, కేటాయింపు మరియు ఆర్థిక వనరుల వినియోగం) చట్టం-2013 నకు విధించిన 10 సం॥ల కాల పరిమితి 2023కు ముగియనున్నది. కావున ఈ కాల పరిమితిని తొలగించి చట్టాన్ని శాశ్వతంగా కొనసాగించాలి.

ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం పేరును ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధినిధి చట్టంగా మార్చాలి.

ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఖర్చు కాకుండా మిగిలిపోయిన నిధులను మరుసటి సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్‌కు అదనంగా కలిపి ఖర్చు చేయాలి.

2014-15 ఆర్థిక సంవత్సరం నుండి 2021-22 వరకు (8 సంవత్సరాల్లో) సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై సామాజిక తనిఖీ నిర్వహించాలి. అదేవిధంగా 8 సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీలలో వచ్చిన అభివృద్ధిపై అధ్యయనం చేయాలి.

చట్టంలోని సెక్షన్ 22(1) సబ్‌ప్లాన్ ప్రకారం సబ్‌ప్లాన్ సబ్‌ప్లాన్ బడ్జెట్ పర్యవేక్షణకు జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీలు సక్రమంగా తమ విధులు, బాధ్యతలు నిర్వహించే విధంగా పర్యవేక్షించాలి. ఈ కమిటీకి జిల్లాలోని ఎం.ఎల్.ఎ., యం.పి., యం.యల్.సి. లలో ఒకరిని ఛైర్‌పర్సన్‌గా నియమించి, స్థానిక పౌర సంఘాలు, ఎన్.జి.వో.లను భాగస్వాములుగా చేయాలి.

సబ్‌ప్లాన్ అమలు కొరకు ప్రత్యేక యంత్రాంగాన్ని నియమించాలి.

సబ్‌ప్లాన్ ద్వారా అమలుచేస్తున్న పథకాల రూపకల్పనలో ఆయా వర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలి.

సబ్‌ప్లాన్ ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలు గూర్చి ఆయా పథకాలు, కార్యక్రమాల ను గూర్చి ఆయా శాఖలు ఎస్సీ, ఎస్టీ ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలి. *




# స్త్రీలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ర్యాలీలు

**గుంటూరు:**

**ప్రపంచంలో మహిళలపై జరుగుతున్న హింసను నివారించాలని అందుకు ప్రభుత్వాలు, పౌర సమాజం అవగాహన కల్పించడం ద్వారా మహిళలపై జరిగే హింసను నివారించవచ్చని డిబిఆర్‌సి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా॥ రమణమూర్తి తెలిపారు. ఐక్యరాజ్యసమితి కార్యక్రమాల ప్రణాళికను అనుసరించి మహిళలపై జరిగే హింసను నివారించడం కొరకు నవంబర్ 25 నుండి 2 వారాల పాటు అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలనే లక్ష్యంలో భాగంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) ఆధ్వర్యంలో గుంటూరు లాడ్జి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం ఏర్పాటుచేశారు.**

ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి ట్రైనింగ్ కోఆర్డినేటర్ హేమలత మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనకబాటు వల్ల తమ సమస్యలను చెప్పుకోలేని పరిస్థితులు ఉన్నాయని, మహిళలకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి, చైతన్యం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. డిబిఆర్‌సి కమ్యూనిటీ మొబలైజర్ రవితేజ మాట్లాడుతూ, అత్యంత దయనీయ పరిస్థితుల్లో ఉన్న గిరిజన మహిళలను చైతన్యవంతులను చేసి వారిని హింస నుండి, వివక్ష నుండి కాపాడాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సభ్యులు జె. మంజుల, యం. మాధవి, కస్తూరి, విజయలక్ష్మి, జయలక్ష్మి, ధనరాజు, వివిధ ప్రాంతాల మహిళా నాయకులు, సంఘాల సభ్యుల ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఏలూరు:**

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఏలూరు లోని కంద్రికగూడెం సచివాలయ ప్రధాన రహదారిపై మహిళలపై జరిగే వివక్షత, హత్యాకాండలను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించారు. దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ జిల్లా కో-కన్వీనర్ గోసాల ఝాన్సీరాణి మాట్లాడుతూ రాజ్యాంగంలో మహిళలకు హక్కులు కల ్పగచేసినప్పటికీ అవి అమలు కావడం లేదని, హింస జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. హింసకు పాల్పడిన వారిపై త్వరితంగా కఠిన చర్యలు తీసుకుంటే హింసకు పాల్పడకుండా వ్యక్తులు దూరంగా ఉంటారని అన్నారు. బాలికల హక్కుల పరిరక్షణ కోసం రూపొందించిన చట్టాలను పటిష్టంగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలపై దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో




ఏలూరు




రాజుపాలెం, పల్నాడు జిల్లా

మహిళా ప్రతినిధులు సంధ్య, విజయ, కె.రోజా, లక్ష్మి, తిరుపతమ్మ, కిన్నెర తదితరులు పాల్గొన్నారు.

**ముప్పాళ్ళ (సత్తెనపల్లి) పల్నాడు జిల్లా:** ముప్పాళ్ళ మండల కేంద్రమైన చాగంటివారి పాలెం రైతుభరోసా కేంద్రం వద్ద స్త్రీలపై హింసకు వ్యతిరేక ప్రచారోద్యమ కార్యక్రమం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తెనపల్లి ఏరియా కోఆర్డినేటర్ మేడే వెంకటరమణ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ఏపీఎం బాలస్వామి హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో స్త్రీలు సామాజిక ఆర్థిక, రాజకీయ, విద్యాపరంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, గృహహింస, లైంగిక దాడుల ు, వేధింపులు రోజురోజుకూ పెరుగుతున్నాయి అన్నారు. స్త్రీలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వీటన్నింటినీ అరికట్టే ప్రయత్నంలో 1999 డిసెంబర్ 17వ తేదీన ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేకదినం తీర్మానాన్ని చేసింది అని, దీని ప్రకారం ప్రతి సంవత్సరం నవంబర్ 25 స్త్రీల హక్కుల పరిరక్షణ, స్త్రీ హింస వ్యతిరేకదినంగా పాటించడం ప్రారంభించింది అని తెలిపారు. పురుషాధికత్యత సమాజంలో దీర్ఘకాల లింగ అసమానతల ఫలితంగా స్త్రీ తరతరాలుగా అణిచివేతకు గురవుతుంది. మహిళలపై హింస, సాధారణ గృహ హింస, లైంగిక వేధింపుల ు, హత్యాయత్నాలు జరుగుతున్నాయి అన్నారు. గృహ హింసను ఇప్పటికీ చాలామంది అసలు హింసగానే పరిగణించట్లేదు అని తెలిపారు. భారత జెండర్ గ్యాప్ ఇండెక్స్ రేటింగ్ 2022 లో 146 దేశాల్లో మన దేశ ర్యాంక్ 135 లో ఉంది అన్నారు. సమాజంలో మార్పు రావాలి అంటే స్త్రీలు చైతన్యవంతులుగా మారాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు, ఆశా వర్కర్లు, ఎస్.హెచ్.జి. సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ★

# ఎస్సీ, ఎస్టీ రైతులు వ్యవసాభివృద్ధిని సాధించాలి

– శ్రీమతి **తిరుమల,** అగ్రికల్చర్ అసిస్టెంట్

దళిత, గిరిజన సన్న, చిన్నకారు, కౌలు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను పొంది వ్యవసాయాభివృద్ధిలో సత్ఫలితాలను సాధించాలని అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీమతి తిరుమల అన్నారు. రాజుపాలెం మండలం ఎలిమెంటరీ స్కూల్లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రాజుపాలెం మండల దళిత బహుజన రిసోర్స్ కమ్యూనిటీ కొఆర్డినేటర్ గడ్డిపర్తి కోటిరత్నం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధులుగా దళిత బహుజన రిసోర్స్ ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రైతులకు మరియు కౌలు రైతులకు ప్రభుత్వం రైతు భరోసా అందిస్తుందని, బ్యాంకు రుణాలు, సబ్సిడీ




విత్తనాలు, ఎరువులు, రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇస్తున్న వాటిని దళిత గిరిజన రైతులు, కౌలు రైతులు పొందాలని, వ్యవసాయ రంగంలో ప్రకృతి వ్యవసాయ ఆధారిత పంటలు, సేంద్రీయ, ఆర్గానిక్ పద్ధతుల ద్వారా పంటలు పండించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ లక్ష్మీకళ, వాలంటీర్ నాగమల్లిక, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రతినిధులు దార్ల సంపూర్ణరావు, నాగమల్లేశ్వరరావు, మరియదాసు మరియు ఎస్సీ, ఎస్టీ రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు. *

# సేంద్రీయ వ్యవసాయంపై అవగాహనా సదస్సు

**దర్శి:** ఎస్సీ, ఎస్టీ రైతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కెవికె డైరక్టర్ డా. ఎన్.వి.ఎస్.ఎస్. దుర్గాప్రసాద్ అభిప్రాయపడ్డారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం, దర్శి వారి సహకారంతో ఎస్సీ, ఎస్టీ రైతులకు సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కెవికె డైరక్టర్ డా. ఎన్.వి.ఎస్.ఎస్. దుర్గాప్రసాద్ గారు పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి, వివిధ వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమం డిబిఆర్‌సి జిల్లా ప్రతినిధి దార్ల కోటేశ్వరరావు, జి. నాగమణి, కమ్యూనిటీ మొబిలైజర్, జి. వెంకట్రావ్ అధ్యక్షత వహించారు. డిబిఆర్‌సి ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రైతులు ప్రభుత్వం అందించే పథకాలను పొందేలా డిబిఆర్‌సి కృషి చేస్తుందని, అందుకు అర్హులయిన రైతులు, కౌలు రైతులకు నిరంతరం అవగాహనా సదస్సులు నిర్వహించి వారిలో చైతన్యం నింపుతుందని తెలిపారు.




**కురిచేడు:** దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో ప్రకాశం జిల్లా కురిచేడు మండలం అలవలపాడు మరియు భోగనంపాడు గ్రామాలలో కెవికె వారి సహకారంతో ఇచ్చిన టొమోటా, మిరప, కంది, వంగ తోటలను శాస్త్రవేత్తలు పరిశీలించారు. అనంతరం కెవికె ప్రతినిధులు మాట్లాడుతూ పంటలకు తగు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల తెగుళ్ళు నివారించవచ్చు అన్నారు. తెగుళ్ళ నివారణకు అవసరమైన శిక్షణ కెవికె అందిస్తుందన్నారు. డిబిఆర్‌సి ప్రతినిధి నాగమణి మాట్లాడుతూ కురిచేడు మండలంలో ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందడం లేనందున వారికి డిబిఆర్‌సి తోడుగా నిలబడి ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో ఉచితంగా వ్యవసాయపరమైన విత్తనాలు అందిస్తున్నామన్నారు. ఈ విత్తనాలు ద్వారా పండిస్తున్న పంటలను నిరంతరం పర్యవేక్షిస్తూ డిబిఆర్‌సి రైతులకు భరోసా కల్పిస్తున్నదని తెలిపారు. *




నేను, నా దేశం ఈ రెంటిలో నా దేశమే ముఖ్యమైనది - డా॥ బి. ఆర్. అంబేద్కర్



అంబేద్కర్ ఫొటో ఎగ్జిబిషన్, విజయవాడ

## డిబిఆర్‌సి ఆధ్వర్యంలో

# డా.బి.ఆర్. అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమాలు





అంబేద్కర్ ఫొటో ఎగ్జిబిషన్, విజయవాడ




ప్రకాశం జిల్లా



డిబిఆర్‌సి ఆఫీసు, గుంటూరు

# నాణ్యమైన విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్




**ప్రస్తుత సమాజంలో రోజురోజుకూ పెరుగుతున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్థిరపడాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ విద్యార్థులకు తెలియజేశారు. డిబిఆర్‌సి ఆధ్వర్యంలో ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో విద్య, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థినీ, విద్యార్థులతో ఏర్పాటుచేసిన ముఖాముఖి సదస్సులో ప్రొఫెసర్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు విద్య, ఉద్యోగ అవకాశాలపై పూర్తిగా అవగాహనను పెంచుకోవాలని, భవిష్యత్తులో ఉన్నతంగా స్థిరపడాలని విద్యార్థులకు తెలిపారు.**

ఇంకా ఆయన మాట్లాడుతూ, రోజురోజుకీ విద్యార్థుల మధ్య పోటీ పెరిగిపోయిందని, ఆ పోటీని ఎదుర్కొని సమాజంలో స్థిరపడాలంటే అందివచ్చిన అవకాశాన్ని సమర్థవంతంగా అందిపుచ్చుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సాంకేతికపరమయిన కోర్సులను నేర్చుకుని స్థిరపడాలని అన్నారు. ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారి బి. విజయభాస్కర్ మాట్లాడుతూ సమాజంలో ఉన్నతంగా స్థిరపడాలంటే బాగా చదువుకోవాలని, కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని చదివినప్పుడే విద్యార్థులు ఉన్నతంగా స్థిరపడగలరని ఆయన తెలియజేశారు. డిబిఆర్‌సి కార్యదర్శి అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ ఆడపిల్లలు బాగా చదువుకుంటే సమాజంలో మంచి పేరు, గుర్తింపు, హోదా పొందవచ్చని, అవి విద్య ద్వారానే సాధించవచ్చని, ప్రస్తుత సమాజంలో మహిళలు, బాలికలకు మంచి భవిష్యత్తు ఉందని, ప్రభుత్వాలు కూడా మొదటి ప్రధాన్యత వీరికే ఇస్తుందని, ఆ ప్రాధాన్యతను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

**ఈ కార్యక్రమంలో డిప్యూటి కలెక్టర్ గ్లోరియా, మార్కాపురం ఆల్ ఇండియా రేడియో డైరక్టర్ డా॥ సి.హెచ్. మాణిక్యరావు, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా॥ రమణమూర్తి, ట్రైనింగ్ కోఆర్డినేటర్ మాతంగి హేమలత, రీసెర్చ్ కోఆర్డినేటర్ డా॥ ఉమామహేశ్వరరావు, జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, ఒంగోలు పట్టణ కమ్యూనిటీ మొబిలైజర్ ఎం. ఆదినారాయణ, దర్శి, ముండ్లమూరు కమ్యూనిటీ మొబిలైజర్లు గుంటూరు నాగమణి, గోపనబోయిన వెంకట్రావు, వివిధ కళాశాలల నుండి విద్యార్థినీ, విద్యార్థులు సుమారు 400 మంది పాల్గొన్నారు.** ★





నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు - డా॥ బి. ఆర్. అంబేద్కర్



image: Vecteezy.com

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో

# హ్యాండ్‌వాష్ పై అవగాహన

**చేతులు శుభ్రం చేసుకోకుండా భోజనం చేయడం ద్వారా ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని, ముందుగా చేతులు శుభ్రం చేసుకోవాలని, తద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని డిబిఆర్‌సి ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండలం, భట్లూరు గ్రామం ఎంపీపీఎస్ స్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులకు చేతుల పరిశుభ్రత (హ్యాండ్ వాష్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.**

ఈ సందర్భంగా మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ పిల్లలు ఇంటి దగ్గర, పాఠశాలల్లో ఆడుకోవడంతో వారి గోళ్ళల్లోకి మట్టిచేరి ఏదైనా ఆహారం తినేముందుకు చేతులు శుభ్రం చేసుకోకుండా తినడం వల్ల వివిధ రకాల వ్యాధులు వస్తాయని, చేతులుపై వివిధ రకాల బ్యాక్టీరియాలు పెరుగుతాయని, అందుకే సరిగా చేతులు శుభ్రంగా కడుక్కుని ఆహారం తీసుకోవాలని తెలిపారు.

ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయురాలు ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ఆహారానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని, టాయిలెట్‌కి వెళ్ళి వచ్చిన తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, లేని పక్షంలో క్రిములు కడుపులోకి చేరి వివిధ రకాల జబ్బులకు దారితీస్తాయని, నులి పురుగులు ఏర్పడి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అందుకే పిల్లలు తమ చేతులను శుభ్రం చేసుకుని ఆహారం తీసుకోవాలని వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యయనం ప్రకారం చేతులు సబ్బుతో శుభ్రపరచుకోకుంటే వైరస్ ఏర్పడి టైఫాయిడ్, పచ్చకామెర్లు, కళ్ళకలకలు, దగ్గు, జలుబు, నిమోనియా, మెదడువాపు వ్యాధి, చర్మవ్యాధులు వంటివి కూడా వ్యాపిస్తాయని, అందుకే ప్రతి రోజు పిల్లలు మరియు పెద్దలు భోజనానికి ముందు మరియు టాయిలెట్‌కు వెళ్ళి వచ్చిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె సుభాని, అంగన్వాడీ టీచర్ రమాదేవి, ఆయా సుస్మిత, దార్ల సంపూర్ణరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్ తదితరులకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ న్యూస్‌లెటర్‌ను అందించారు. *

---

రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి **అంబటి రాంబాబుచే**

# దళిత సాధికారత న్యూస్‌లెటర్ ఆవిష్కరణ



**దళిత బహుజన రిసోర్స్ సెంటర్** చేస్తున్న కార్యక్రమాలను వివరించి దళిత సాధికారత న్యూస్‌లెటర్‌ను రాష్ట్ర నాటి పారుదల శాఖామంత్రి అంబటి రాంబాబుకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కమ్యూనిటీ మొబిలైజర్ తడ్డిపర్తి కోటిరత్నం అందజేశారు. రాజుపాలెం మండలం ఇనుమెట్ల గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా స్థానిక సచివాలయంలో రాష్ట్ర నీటి పారుదల శాఖామంత్రి అంబటి రాంబాబు గారికి ఆమె న్యూస్‌లెటర్‌ను అందజేశారు. అనంతరం న్యూస్‌లెటర్‌ను పరిశీలించిన మంత్రిగారు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు చాలా బాగున్నాయని మరియు ఆ సంస్థ డైరక్టర్ అల్లడి దేవకుమార్‌ని అభినందించారు. భవిష్యత్‌లో చాలా కార్యక్రమాల ద్వారా సేవలు అందించాలని సంస్థలో పనిచేస్తున్న ప్రతినిధులకు సూచన చేశారు. అవసరమైతే తన సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పార్టీ కార్యకర్తలు, మేధావులు పాల్గొన్నారు. *



రాష్ట్ర సదస్సులో ప్రసంగిస్తున్న శ్రీమతి కె. సునీత, IAS, Principal Secretary, Handlooms and Textiles, A.P.

# క్షేత్రస్థాయి మహిళా నాయకుల రాష్ట్ర సదస్సు

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి మహిళా నాయకుల రాష్ట్ర సదస్సును 29.07.2022 ఆంధ్ర లయోలా కళాశాల, విజయవాడ నందు నిర్వహించారు.**

- **అల్లడి దేవకుమార్, డిబిఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి** మాట్లాడుతూ ప్రతి మహిళకూ గొప్ప సామర్థ్యాలు ఉంటాయని, వారికి సరైన అవకాశాల్ని కల్పిస్తే అట్టడుగు వర్గాల పరిస్థితిని మార్చగలరని, అలాగే క్రింది స్థాయిలో ఉన్న మహిళా లీడర్లను గుర్తించి వారికి అవార్డులు అందించి, సత్కరించడం కార్యక్రమంల యొక్క ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు.

- **శ్రీమతి సునీత, ఐ.ఎ.ఎస్., ప్రిన్సిపల్ సెక్రటరి, ఏ.పీ. చేనేత, జౌళిశాఖ** మాట్లాడుతూ అట్టడుగు వర్గాల స్త్రీలు, పిల్లల గురించి గొంతు విప్పాలని, నాయకత్వ లక్షణాలను బలోపేతం చేసుకోవాలని సూచించారు. అభివృద్ధి పథంలో అడుగులు వేస్తున్న అణగారిన వర్గాల మహిళలను ఉదాహరణగా తీసుకుని వారిలా ఎదగాలని, ప్రభుత్వం నుంచి అందే అవకాశాలు, సంక్షేమ పథకాలు ఎట్టి పరిస్థితుల్లోను వారికి అందేలా చేయాలని సూచించారు. అందుకు తన పరిధి మేరకు సహాయ సహకారాలు అందిస్తానని డిబిఆర్‌సి కార్యక్రమాల్లో భవిష్యత్తులో కూడా పాల్గొంటానని తెలిపారు.

- **ఎ.ఎమ్.డి. ఇంతియాజ్, ఐ.ఎ.ఎస్., సి.ఇ.ఒ., సెర్ప్** మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక బృందాల సభ్యులు తయారుచేసే వివిధ ఉత్పత్తులను "అమెజాన్" వంటి సంస్థలతో మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నామని, అలాగే దళిత, గిరిజన మహిళల కొరకు ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రత్యేక పథకాలు అందుకోవాలని సూచించారు.

- **సరస్వతిరాజు అయ్యర్, ఆచార్య నాగార్జున యూనివర్శిటి ప్రొఫెసర్** మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, లైంగికంగా దోపిడీకి గురవుతున్నారని, విద్య అనే ఆయుధం ద్వారా మాత్రమే ఈ బానిసత్వం నుంచి విముక్తి పొందగలరని, అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయపరమైన సాధికారత కూడా మహిళలకు అవసరమని, మహిళలు వారి ఆరోగ్యం మరియు శ్రేయస్సుపై దృష్టి పెట్టాలని తద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు.




ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం - డా॥ బి. ఆర్. అంబేద్కర్



- **శ్రీమతి సురేఖ గరిమెళ్ళ, సీనియర్ రీసెర్చ్‌ఫెలో, టి.జి.ఐ., న్యూఢిల్లీ** మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళల ఆరోగ్యం చాలా కీలకపాత్ర పోషిస్తోంది. వీరి ఆరోగ్యంపైన సమాజంలో ఉన్న అజ్ఞానాన్ని ఎలా వెలుగు లోకి తేవాలి, వారి ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించాలని, వారి ఆరోగ్య అవసరాలపై బహిరంగంగా చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.
- **డా॥ పి. సుబ్బారావు, మనస్తత్వ శాస్త్రవేత్త** మాట్లాడుతూ డా॥ బి.ఆర్. అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం అనేక దేశాలకు మార్గదర్శకం అని, మహిళల హక్కులు, చట్టాలు, రక్షణ కొరకు ఎంతో ముందుచూపుతో రాజ్యాంగంలో పొందుపరచారని ప్రతి మహిళా అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సదస్సులో డిబిఆర్‌సి ప్రోగ్రాం మేనేజర్ శామ్యూల్ అనిల్‌కుమార్, ఫైనాన్స్ మేనేజర్ జె. నాగలక్ష్మి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా॥ రమణమూర్తి, జిల్లాల కోఆర్డినేటర్లు జామి రమాదేవి, ఎస్. జ్యోతి, దార్ల కోటేశ్వరరావు, మల్లెల చిన్నప్ప, కమ్యూనిటి మొబిలైజర్లు గోసాల ఝాన్సీరాణి, జూలపల్లి మంజుల, మేడే వెంకటరమణ, గుంటూరు నాగమణి మరియు కస్తూరి తదితరులు పాల్గొనడం జరిగింది.

**రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో కమ్యూనిటీ అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్న 25 మంది మహిళా నాయకులను గుర్తించి వారిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని 7 జిల్లాల నుండి 150 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.** ⋆






# రాజ్యాంగ ఆమోద దినోత్సవం

**200** ఏండ్ల విదేశీయుల పాలనలో ఆంక్షలు, కట్టుబాట్ల మధ్య బ్రతికిన మనము, మనకు మనమే రాజ్యాన్ని పాలించుకోవాలంటే అందుకు అవసరమైన రాజ్యాంగం కావాలని అభిప్రాయపడిన స్వాతంత్ర్య పోరాట పెద్దలు, ప్రముఖులు బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాయడంలో న్యాయం చేయగలడని భావించి రాజ్యాంగ రచనా బాధ్యతలను అప్పగించారు. రాజ్యాంగం రాయడానికి 8 మంది సభ్యులను ఎన్నుకున్నప్పటికీ వివిధ కారణాల మూలంగా అంబేద్కర్ ఒక్కరే రాత్రింబవళ్లు కష్టపడి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి రాజ్యాంగం రచించారు. తదనంతరం ఎన్నో చర్చోపచర్చల తరువాత నవంబర్ 26,1949 లో ఆమోదించారు. భారత ప్రభుత్వం ఈ రోజుకు ఒక గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రాజ్యాంగ దినోత్సవంగా 2015 సంవత్సరంలో ప్రకటించింది. భారత రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను నేటి బాల బాలికలకు తెలియజేయాలని రాష్ట్ర వ్యాప్తంగా అవగహనా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించి, 6 జిల్లాలలో కార్యక్రమాలు నిర్వహించారు.

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 73 సంవత్సరాలు పూర్తయినప్పటికీ చాలామంది భావి భారత పౌరులకు భారత రాజ్యాంగం యొక్క ఆవశ్యకత గురించి పూర్తిగా తెలియక తమకు రావల్సిన మరియు పొందవలసిన హక్కులను గురించి తెలుసుకోలేకపోతున్నారు. పేదరికం, నిరుద్యోగం మొదలైన కారణాలు ప్రజలను, యువతను తప్పుదారి పట్టిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్క విద్యార్థీ భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భావించిన దళిత బహుజన రిసోర్స్ సెంటర్ అందుకు అవసరమైన ప్రణాళికను రూపొందించి ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు, కృష్ణ మరియు ఏలూరు, విశాఖపట్నం (7 జిల్లాల్లో) విద్యార్థులకు భారత రాజ్యాంగం పట్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహించింది. ఇందులో భాగంగా భారత రాజ్యాంగం గురించి వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు, వకృత్వ పోటీలు నిర్వహించింది.

ఈ కారక్రమ ముఖ్యఉద్దేశ్యం పాఠశాలల్లో చదివే విద్యార్ధినీ విద్యార్థులకు రాజ్యాంగంపై కొంత అవగాహనను కల్పించి శక్తివంతమైన విద్యార్థులుగా తయారుచేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం రూపొందించారు. ఈ కార్యక్రమంలో 8 నుండి 10వ తరగతుల విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. మొత్తం 600 పైచిలుకు విద్యార్థులు ఇందులో భాగం అయ్యారు. డిబిఆర్సి ప్రధాన కార్యదర్శి అల్లడి దేవకుమార్ భారత రాజ్యాంగ దినోత్సవం గురించి మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో యువతీ యువకులు భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, భారత దేశాన్ని ఇంకా శక్తివంతంగా నిర్మించాలంటే అందుకు రాజ్యాంగం యొక్క మౌలిక సూత్రాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమని, విద్యార్థి దశ నుంచే రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్క పౌరుడూ తెలుసుకోవాలని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో 6 జిల్లాల్లోని ఉపాధ్యాయులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కోఆర్డినేటర్లు, కమ్యూనిటీ మొబలైజర్లు, సిటీ కోఆర్డినేటర్లు, ఓఎల్సి సిబ్బంది మొదలైనవారు పాల్గొనారు. *



సాంకేతిక పరివర్తన భవన్, గుంటూరులో భారత రాజ్యాంగం గురించి నిర్వహించిన క్విజ్ పోటీల్లో గెలిచిన విద్యార్థినులకు సర్టిఫికెట్లు, షీల్డ్‌లను ప్రదానం చేసిన గుంటూరు జిల్లా డిడి మధుసూధన్, డిబిఆర్సి రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ తదితరులు

# "బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక" పుస్తకావిష్కరణ



"బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక" పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఏలూరు జిల్లా కలెక్టర్ శ్రీ **వి. ప్రసన్న వెంకటేష్,** ఐ.ఎ.ఎస్., మరియు డిబిఆర్‌సి ప్రతినిధులు



పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీ **టి. శివశంకర్,** ఐ.ఎ.ఎస్., మరియు డిబిఆర్‌సి ప్రతినిధులు

**నేటి బాలలే రేపటి పౌరులు** అనే నినాదం సాఫల్యం కావాలంటే విద్యార్థులకు ఈ దేశం యొక్క ముఖచిత్రాన్నే మార్చే రాజ్యాంగం యొక్క ఆవశ్యకత గురించి తెలియజేయాలని డిబిఆర్‌సి కార్యదర్శి అల్లడి దేవకుమార్ అభిప్రాయపడ్డారు.

అందుకోసం విద్యార్థుల కొరకు భారత రాజ్యాంగ ప్రవేశికను విద్యార్థులకు అర్థమయ్యేలా రూపొందించి విద్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ పుస్తకాన్ని ముద్రించారు. జిల్లాలోని అన్ని కేంద్రాల్లో జిల్లా కలెక్టర్లు, విద్యాధికారులు, ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. తదనంతరం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బాలల కోసం భారత రాజ్యాంగ ప్రవేశిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. భారత రాజ్యాంగ ప్రవేశికలో ప్రధాన అంశాలైన భారత ప్రజలమైన మేము, సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర, న్యాయాన్ని, స్వేచ్ఛను, సౌభ్రాతృత్వం తదితర అంశాలను గూర్చి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సవివరంగా వివరించి విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. దీని ప్రధాన ఉద్దేశ్యం బాల, బాలికలందరూ భారత రాజ్యాంగాన్ని అర్థం చేసుకుని భవిష్యత్ సుందర భారతాన్ని నిర్మించడంలో భాగస్వాములు అవ్వాలన్నేదే డిబిఆర్‌సి ఆలోచన.

**ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల కోఆర్డినేటర్లు, కమ్యూనిటీ మొబిలైజర్లు, సిటీ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.** ★

## అసంఘటిత రంగ కార్మికులకు వెన్నుదన్నుగా నిలుస్తున్న డిబిఆర్‌సి

**సమాజాభివృద్ధిలో** అసంఘటిత కార్మికుల పాత్ర చాలా ముఖ్యమైనది. వీళ్ళు బ్రతుకుతెరువుకోసం ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వలస వెళ్తూ జీవనం సాగిస్తుంటారు. అసంఘటిత రంగ కార్మికుల అవసరం దేశానికి, ప్రపంచానికి చాలా ముఖ్యం. వీళ్ళు లేకుండా ఏ దేశం కూడా అభివృద్ధి చెందదు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. దాదాపు అసంఘటిత రంగ కార్మికులు నిరక్ష్యరాశ్యులుగా ఉండడం చేత వారికి ప్రభుత్వాలు అందించే పథకాల గురించి సరైన సమాచారం పొందలేక, దరఖాస్తు చేసుకోలేక పోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో డిబిఆర్‌సి అసంఘటిత కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా WPC సహకారంతో, ఇండియా లేబర్‌లైన్ (1800-833-9020) నేషనల్ హెల్ప్‌లైన్- విజయవాడ, గుంటూరులలో ప్రారంభించడం జరిగింది.

డిబిఆర్‌సి ప్రతినిధులు విజయ్ మరియు ఈశ్వర్‌లు ఫీల్డ్‌లో కార్మికుల సమస్యలను గురించి పనిచేస్తున్న క్రమంలో విజయవాడ డంపింగ్ యార్డులో చెత్త ఏరుకుని మస్తాన్ మరియు అతని కుటుంబం జీవిస్తున్నది. అనారోగ్య కారణం వల్ల మస్తాన్ భార్య అకాల మరణం పొందింది. అయితే ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన పథకంలో ప్రతిఏటా 342 రూపాయలు ఆమె బ్యాంకులో జమ అవుతూ ఉన్నాయి. దీనివల్ల ఆమెకు 2 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ మొత్తం పొందడానికి అర్హత ఉంది. కాని నిరక్షరాస్యుడు అయిన మస్తాన్‌కు ఈ విషయాల పట్ల అవగాహన లేక అవి పొందలేకపోయారు. ఫీల్డ్ పర్యటనలో భాగంగా ఈ విషయం డిబిఆర్‌సి ప్రతినిధులకు తెలియడంతో ఆ ఇన్సూరెన్స్ డబ్బులు రావడానికి కృషి చేసి ఆ మొత్తము వచ్చేలా కృషి చేశారు. తనకు చేసిన సహాయానికి మస్తాన్ డిబిఆర్‌సి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ★



# బాలల హక్కుల వారోత్సవాలు

Photo by: Rene Bernal on Unsplash

**నేటి బాలలే రేపటి పౌరుల అనే నినాదం కొన్ని వందల సంవత్సరాల నుండి మనం వింటూనే ఉన్నాము. బాలల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చాలా పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తూనే ఉన్నాయి. కానీ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికీ, ఆజాదీకా అమృత్ మహోత్సవాలు జరుపుకుంటున్నప్పటికీ చిన్న పిల్లలపై రోజురోజుకీ హత్యలు, మానభంగాలు తగ్గక పెరుగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం జరుగుతున్న, జరిగిన పరిణామాలను పరిశీలించిన డిబిఆర్‌సి పిల్లలు మరియు పెద్దలలో చైతన్యం కోసం, ప్రభుత్వ పథకాల గురించి, భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కుల వారోత్సవాల కార్యక్రమాలు నవంబర్ 14 నుండి నవంబర్ 20 2022 వరకు నిర్వహించింది.**




**బాలల** కోసం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ బాలలను చైతన్యం చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 8 జిల్లాల్లో 22 ఔడ్డోర్ లెర్నింగ్ సెంటర్లలోని బాలలకు వివిధ రకాల ఆటల, పాటల పోటీలు నిర్వహించి వారికి చదువుపై శ్రద్ధ కలిగేలా ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

ఆటల పోటీల్లో స్వచ్ఛందంగా పాల్గొన్న బాలలకు ప్రత్యేక బహుమతులు ఇచ్చి ప్రోత్సహించింది డిబిఆర్‌సి. వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు బాలల హక్కుల గురించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాల గురించి, బాలల డిబిఆర్‌స సహకారంతో ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలు అన్నీ ఔట్‌డోర్ లెర్నింగ్ సెంటర్లలో నిర్వహించారు. మరియు స్థానిక ప్రజలు సహాయ సహకారాలు అందించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానంగా స్థానిక సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు, డిబిఆర్‌సి ప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి బాలలే రేపట పౌరులు అనే మాటలకు అర్ధం రావాలంటే బాలలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనే



















లక్ష్యంతో ఔట్‌డోర్ లెర్నింగ్ సెంటర్లలలోని పిల్లలకు "నేను నా భవిష్యత్తు" అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. సుమారు 3000 మంది బాలలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ పోటీల్లో గెలిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని ప్రాంతాల నుండి సుమారు 2000 మంది బాల బాలికలు పాల్గొని ర్యాలీలు నిర్వహించారు. *



విజయవాడలో జరిగిన కార్యక్రమంలో నక్కల కులస్థులకు కుల ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న శ్రీ **వెల్లంపల్ల శ్రీనివాస్,** మాజీ మంత్రివర్యులు; శ్రీ **మల్లాది విష్ణు,** ఎమ్మెల్యే; శ్రీ **ఢిల్లీరావు,** కలెక్టర్, ఎన్టీఆర్ జిల్లా

# నక్కల కులస్థులకు కుల ధృవీకరణ పత్రాలు మంజూరుకై డిబిఆర్‌సి తోడ్పాటు

**గత 10 సంవత్సరాలుగా విజయవాడలో నివాసం ఉంటున్న నక్కల కుటుంబానికి చెందిన వారు కుల ధృవీకరణ పత్రాలు లేక ఎటువంటి ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్నారు. ఈ సమస్య గురించి కొంతమంది నక్కల కులానికి చెందిన వారు డిబిఆర్‌సి ప్రతినిధులను కలిసి వారు ఎదుర్కొంటున్న కుల ధృవీకరణ పత్రాల సమస్యను వివరించారు. ఈ అంశం గురించి డిబిఆర్‌సి ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు అయిన జిల్లా కలెక్టర్, డిఆర్‌ఒ, డిటిడబ్ల్యుఒ, డిఎమ్‌ఒ, ఎమ్ఆర్వో గార్లకు వినతిపత్రాలు ఇచ్చి సమస్యల పరిష్కారం కొరకు తగువిధంగా కృషి చేయాలని వినతిపత్రాలు ఇచ్చారు.**

ఈ అంశంపై కలెక్టర్ గారు 2022 జూన్‌లో స్పెషల్ డ్రైవ్‌ను కాన్ఫరెన్స్ రూమ్‌లో ఏర్పాటుచేసి, నక్కల వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారికి సహాయం చేస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది. డిబిఆర్‌సి సభ్యుల 4 నెలల నిరంతర కృషి వల్ల 31.10.22, కలెక్టర్ ఆఫీసులో నక్కల కమ్యూనిటీ వారికి క్యాస్ట్ సర్టిఫిట్స్ మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 190 మందికి కుల ధృవీకరణ పత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు శ్రీ వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నక్కల కులానికి చెందిన వారికి కుల ధృవీకరణ పత్రాలు అందించడం చాలా సంతోషంగా ఉందని, రాష్ట్రంలో ఇలాంటి అణగారిన వర్గాల శ్రేయస్సు కొరకు, వారి సంక్షేమం కోసం పనిచేస్తున్న డిబిఆర్‌సి సేవలు చాలా గొప్పవని అభిప్రాయపడ్డారు. నక్కలవారి సంక్షేమం కోసం డిబిఆర్‌సి తీసుకొచ్చే ప్రతిపాదనలను రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళతానని మరియు అవి అమలయ్యేలా కృషి చేస్తానని తెలిపారు.

జిల్లా కలెక్టర్ శ్రీ ఢిల్లీరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పొందాలని, అందుకు అవసరమైన కుల ధృవీకరణ పత్రాలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని తెలపారు. ఎన్నో ఏళ్లుగా కుల ధృవీకరణ పత్రాలు లేక, ప్రభుత్వ పథకాలు పొందలేక ఇబ్బందులు పడుతున్న వారికి డిబిఆర్‌సి చేదోడువాదోడుగా నిలబడి అవి పొందడంలో ప్రముఖపాత్ర పోషించడం హర్షణీయమన్నారు.

ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ డిబిఆర్‌సి చేస్తున్న సామాజిక కార్యక్రమాలను గత కొంతకాలంగా చాలా దగ్గరగా చూస్తున్నానని, ఏ ఆధారం లేకుండా జీవిస్తున్న నక్కల కులానికి చెందినవారి సంక్షేమం కొరకు కృషి చేయడం మంచి పరిణామమని అన్నారు. భవిష్యత్తులో వీళ్ళ సంక్షేమం కోసం అవసరమైన తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

డిబిఆర్‌సి జిల్లా కోఆర్డినేటర్ జామి రమాదేవి మాట్లాడుతూ, అట్టడుగున ఉన్న ప్రజలను సమాజంలో గౌరవం, హోదా, పొంది అందరితోపాటు సమానంగా జీవించే విధంగా వారి సాధికారత కోసం ప్రయత్నం చేస్తుందని తెలిపారు. వీళ్ళు ఎండనక, వాననక కష్టపడుతున్నా వీరి కుటుంబ ఆర్థిక పరిస్థితులు అధ్వానంగా ఉందని, వారికి కుల ధృవీకరణ పత్రాలు లేక ప్రభుత్వ పథకాలు పొందలేక పోతున్నారని, అందుకోసం అన్ని ప్రభుత్వ శాఖలకు వినతిపత్రాలు ఇచ్చి కుల ధృవీకరణ పత్రాలు ఇచ్చేలా కృషి చేశామని తెలిపారు.

నక్కల కులానికి చెందిన ప్రతినిధులు మాట్లాడుతూ, గత 10 సం॥ల నుండి కుల ధృవీకరణ పత్రాల కోసం తిరుగుతూనే ఉన్నాము. కానీ మమ్మల్ని ఎవరూ పట్టించుకోలేదు, ఎంతోమంది



ప్రభుత్వ అధికారులతో
కుల ధృవీకరణ పత్రాలు పొందిన
ఆనందంలో నక్కల కులస్థులు

సహాయం చేస్తామనిచెప్పి మా అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని మా దగ్గర కొంత డబ్బులు కూడా తీసుకున్నారు. కానీ డిబిఆర్‌సి మా నుండి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా మాకోసం అహర్నిశలు ప్రయత్నం చేసి మాకు కుల ధృవీకరణ పత్రాలు రావటానికి కృషి చేసింది అని తెలిపారు. డిబిఆర్‌సి జిల్లా ప్రతినిధులకు నక్కల కులానికి చెందిన ప్రతి ఒక్కరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మంత్రివర్యులు వెల్లంపల్లి, డిఆర్ఒ, జె.సి., ఎమ్మార్వో, డిటిడబ్లు జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, డిబిఆర్‌సి ప్రతినిధులు పాల్గొన్నారు. *



## ఓబులనాయుడు పాలెంలో బోర్‌వెల్ ప్రారంభం



డిబిఆర్‌సి ఆధ్వర్యంలో కేరింగ్ క్లౌడ్ ఆర్గనైజేషన్ సహకారంతో ఓబులనాయుడుపాలెం అంబేద్కర్ కాలనీలో నిర్మించిన బోర్‌వెల్‌ను స్థానిక రాజకీయ పార్టీ యువజన విభాగం ప్రతినిధి నూనె ఉమామహేశ్వరరెడ్డి, విద్యార్థి విభాగం నుండి పానుగంటి చైతన్య ప్రారంభించారు. పేదలు నివసిస్తున్న ప్రాంతంలో తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని గమనించి ఆ సమస్యను పరిష్కరించదానికి బోర్‌వెల్ ఏర్పాటు చేశారు.

నూనె మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలు నివసిస్తున్న ఈ ప్రాంతంలో బోర్‌వెల్ ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. ఇందుకోసం కేరింగ్ క్లౌడ్ ఆర్గనైజేషన్ ద్వారా రూ. 1,30,000లు వెచ్చించారు.

డిబిఆర్‌సి ప్రోగ్రాం మేనేజర్ శ్రీ శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ, గత 5 సం॥ల నుండి వేస్ట్ పిక్కర్ల అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని, నీటి కోసం కష్టాలు పడుతున్న వీరికి నీటి వసతి కల్పించిన కేరింగ్ క్లౌడ్ ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డిబిఆర్‌సి కమ్యూనిటీ మొబిలైజర్ వి. రవితేజ మాట్లాడుతూ, డంపింగ్ యార్డులో వేస్ట్ పిక్కర్లకు ఎటువంటి వసతి సౌకర్యాలు లేవని, ఎంతో అవసరమయిన నీటిని ప్రతిరోజు కొనుక్కుని బతకాలంటే చాలా కష్టం అని అలాంటి పరిస్థితి నుండి వీరికి వెసులుబాటు కల్పించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేరింగ్ క్లౌడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు డా. బి.వి.ఎస్. గోపీనాథ్ చీపిరి, సంస్థ ప్రతినిధులు డా. రమ్య, డిబిఆర్‌సి ప్రోగ్రాం మేనేజర్ శామ్యూల్ అనిల్, రవితేజ, పావని తదితరులు పాల్గొన్నారు. *

# సాగుదారుల గుర్తింపు కార్డులు పొందడం కౌలు రైతుల హక్కు

**పంట రుణాలు, వ్యవసాయ పరికరాలు, విత్తనాలు, ఎరువులు పొందడానికి సిసిఆర్ కార్డులు ఉపయోగపడతాయని, కౌలు రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ చిన్నప్ప తెలిపారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో రైతులకు సిసిఆర్సి కార్డులపై గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద సిసిఆర్సి (క్రాప్ కల్టివేటర్స్ రైట్ కార్డు) పంట సాగుదారుని హక్కు చట్టం గురించి కౌలు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.**



కౌలు రైతులకు సిసిఆర్సి కార్డుల గురించి పల్నాడు జిల్లాలో అవగాహన కల్పిస్తున్న డిబిఆర్సి ప్రతినిధులు

ఈ కార్యక్రమంలో చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వం అందించే పథకాలు / ప్రోత్సాహకాల్ని పొందాలంటే అందుకు అవసరమైన గుర్తింపు కార్డులైన సిసిఆర్సి కార్డులు ఉన్నప్పుడే రైతులకు సహాయం అందుతుందని అభిప్రాయపడ్డారు. కౌలు రైతులకు సిసిఆర్సి కార్డుల గురించి రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో డిబిఆర్సి సభ్యులు నిరంతరం గ్రామాల్లో పర్యటిస్తూ రైతులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నారు.

డిబిఆర్సి కమ్యూనిటి మొబిలైజర్ ఎమ్. వెంకటరమణ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ రైతులు, కౌలు రైతులుగా వ్యవసాయం చేస్తున్నప్పటికీ ఎంతోమంది సిసిఆర్సి కార్డులు పొదలేకపోతున్నారని, తద్వారా ప్రభుత్వం అందించే పెట్టుబడి సహాయం అందుకోలేకపోతున్నారని తెలిపారు. ప్రతి ఒక్క ఎస్సీ, ఎస్టీ రైతు సిసిఆర్సి కార్డులు పొందేలా డిబిఆర్సి కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి ఎస్సీ, ఎస్టీ రైతు అభివృద్ధి చెందేలా ప్రయత్నం చేస్తున్నామని, అందుకొరకు భూ యజమానులతో మాట్లాడి సిసిఆర్సి కార్డులు వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. వెంకటరమణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రైతులకు, కైలు రైతులకు ప్రభుత్వం ద్వారా సిసిఆర్సి కార్డులు తీసుకున్న ప్రతి రైతుకు రైతు భరోసా అందిస్తున్నారని, అదేవిధంగా బ్యాంకు రుణాలు, సబ్సిడి విత్తనాలు, ఎరువులు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇస్తున్నటువంటి వాటిని దళిత, గిరిజన రైతులు, కౌలు రైతులు పొందాలని అన్నారు.

పల్నాడు జిల్లా రాజుపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీమతి తిరుమల మాట్లాడుతూ దళిత, గిరిజన సన్నకారు రైతులు, కౌలు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను పొంది వ్యవసాయంలో సత్ఫలితాలను సాధించాలని అన్నారు. రాజుపాలెం ఎలిమెంటరీ పాఠశాలలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలపై ఎస్సీ, ఎస్టీ రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు డిబిఆర్సి కమ్యూనిటీ మొబిలైజర్ జి. కోటిరత్నం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా వ్యవసాయ రంగంలో ప్రకృతి, వ్యవసాయ ఆధారిత పంటలు సేంద్రీయ, ఆర్గానిక్ పద్ధతుల ద్వారా పంటలు పండించాలని రైతులకు అవగాహన కల్పించారు.

**ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ లక్ష్మీకళ, వాలంటీర్ నాగమల్లిక, డిబిఆర్సి ప్రతినిధులు దార్ల సంపూర్ణరావు, నాగమల్లేశ్వరరావు, మరియదాసు మరియు ఎస్సీ, ఎస్టీ రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.** *



కౌలు రైతుల ప్రచారోద్యమంలో కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న తాళ్ళూరు మండల తహశీల్దార్ పి.బ్రహ్మయ్య ప్రకాశం జిల్లా



కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం - డా॥ బి.ఆర్. అంబేద్కర్

# పెరటి పంటలకు ప్రోత్సాహం, సహకారాలు అందిస్తున్న డిబిఆర్‌సి

**ప్రతి గ్రామంలో తమ ఇంటి పరిసరాల్లో ఆకుకూరలు, కూరగాయలు పెంచుకుని ప్రకృతి సహజంగా లభించే పోషకాలు తీసుకుని ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డాక్యుమెంట్ కోఆర్డినేటర్ డా॥ ఉమామహేశ్వరరావు తెలిపారు.**

పెట్టుబడిలేని ప్రకృతి వ్యవసాయం పెరటితోట విత్తనాలైన తోటకూర, పాలకూర, గోంగూర, బెండకాయ, సొరకాయలు, కాకరకాయ, గోరుచిక్కుళ్లు, చెట్టు చిక్కుళ్లు, టమాట, వంకాయలు మొదలైన 11 రకాల విత్తనాలు డా॥ ఉమామహేశ్వరరావు పంపిణీ చేశారు.

డిబిఆర్‌సి ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండలంలోని వెన్నదేవి, కంకణాలపల్లి గ్రామాల్లో పెంచుకునేందుకు ఆకుకూరలు, కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. కూరగాయలు, ఆకకూరలు తమ ఇంటి ముందు ఖాళీగా వున్న స్థలాల్లో మొక్కలు నాటి తీగ పందిరి వేసి కూరగాయలు పండించుకోవాలని, కుటుంబంపై ఆర్థిక భారం పడకుండా ఉండడానికి కిచెన్ గార్డెన్స్ ఉపయోగకరంగా ఉంటుందని, సహజసిద్ధమైన కూరలను తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, దానికోసం డిబిఆర్‌సి సంస్థ ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా కూరగాయ విత్తనాలు అందిస్తుందని తద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. గతంలో జీవామృతం, సేంద్రీయ ఎరువుల, ప్రకృతి సహజంగా పండించిన పంటల వల్ల అనారోగ్యంతో బాధపడుతున్నారని వాటిని తగ్గించేందుకు ప్రకృతి సహజంగా వ్యవసాయ పద్ధతులు గురించి తెలుసుకోవాలని వివరించారు. ఈ విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో డిబిఆర్‌సి ప్రతినిధులు కోసూరి ప్రసాద్, అండాలు దావల ప్రేమ్‌కుమార్, మోహన్, దార్ల సంపూర్ణరావు, గుజ్జర్లపూడి ఇన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

**భృగుబండ గ్రామంలో..** ప్రతి ఒక్కరూ ప్రకృతిసిద్ధంగా పండించిన పంటలను తినడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని, ఎటువంటి అనారోగ్యాలు తొందరగా దరిచేరలేవని కమ్యూనిటీ మొబలైజర్ శ్రీమతి మేడే వెంకటరమణ తెలిపారు. సత్తెనపల్లి మండలం భృగుబండ గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో గ్రామంలోని రైతులు, మహిళలు పాల్గొన్నారు. తదనంతరం 40 కుటుంబాలకు కూరగాయ విత్తనాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కోటేశ్వరరవు గారు, సచివాలయ సెక్రటరి శివపార్వతమ్మ గారు, అగ్రికల్చర్ అసిస్టెంట్ జ్యోతి గారు పాల్గొన్నారు. *



దర్శి మండలంలో కిచెన్ గార్డెన్‌ను పరిశీలిస్తున్న డిబిఆర్‌సి ప్రతినిధి నాగమణి



సత్తెనపల్లి మండలం




దర్శి మండలం

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం

# ఆదివాసీ మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

- అల్లడి దేవకుమార్

**గుంటూరు:**

అక్షరం, ఆరోగ్యం, ఆర్థికాభివృద్ధి సాధించిననాడు దళిత ఆదివాసీల మహిళల సాధికారత సాధ్యపడుతుందని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ పిలుపునిచ్చారు. 75 ఏళ్ళ స్వాతంత్ర్య భారతదేశంలో ప్రభుత్వాలు, ఎందరో పాలకులు మారినా అడవి బిడ్డల బతుకుల మారడం లేదని, వారిని సభ్యసమాజంలో భాగస్వామ్యం చేయాలని, వారి అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో డిబిఆర్‌సి పనిచేస్తున్న అన్ని ప్రాంతాలలో ఆదివాసీ దినత్సవ చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. స్థానిక గుంటూరు రెవెన్యూ భవన్‌లో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో దళిత ఆదివాసీల మహిళా సాధికారత సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవకుమార్ మాట్లాడుతూ మహిళలు ఉన్న స్థితి నుంచి ఉన్నతమైన స్థాయికి రావటానికి చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభిస్తేనే మహిళలు ఆర్థికాభివృద్ధి సాధ్యమని అభిప్రాయపడ్డారు. జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్. ఓబులనాయుడు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు తమ పిల్లలను కేజీ నుంచి పీజీ వరకు విద్యనభ్యసించడానికి ప్రభుత్వ కృషి చేస్తోందని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం నుంచి వచ్చే అమ్మఒడి, విద్యాదీవెన, విద్యావతసతి, విద్యాకానుక వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే చిన్నతనంలో పెండ్లి చేసుకుని తన భర్త సహాయ సహకారాలతో చదువుకుని తద్వారా స్త్రీలకు విద్యను అందించాలనే లక్ష్యంతో తమ సొంతంగా పాఠశాలలను నిర్మించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి 60 మంది మహిళలు పాల్గొన్నారు.

**అచ్చంపేట:**

భారత దేశంలో ఆదివాసీలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఇంకా వెనుకబడి ఉన్నారని డిబిఆర్‌సి ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో స్థానిక అచ్చంపేట పంచాయితీ కార్యాలయంలో అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రైబల్ వెల్ఫేర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ రీసెర్చ్ సెంటర్ ప్రాజక్టు డైరక్టర్ మరియు లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు బాణావత్ నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీలు ఇప్పటికీ మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిమీదా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అచ్చంపేట మండల అధ్యక్షులు చిలక చంద్రయ్య మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్నటువంటి సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని, ఆదివాసీ పిల్లలను చదివించి ఉద్యోగాలు పొందిననాడు ఆర్థికంగా అభివృద్ధిని సాధిస్తారని తెలిపారు. గుంటూరు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డి. చంద్రనాయక్ మాట్లాడుతూ ఆదివాసీలకు 500 కుటుంబాలు ఉన్నటువంటి గ్రామాలను గుర్తించి ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని, ఆదివాసీల లిపిని గుర్తించి భారత రాజ్యాంగంలో ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. *






భవనాన్ని గట్టి పునాది నిలబెట్టినట్లే విద్యార్థులు సత్ప్రవర్తనతో దేశాన్ని నిలబెట్టుకోవాలి - డా॥ బి.ఆర్. అంబేద్కర్

అచ్చంపేట ఎంపీపీ భూక్య రజనీ బాయ్ కృష్ణనాయక్ మాట్లాడుతూ ప్రభుత్వము ఆదివాసీలకు వారి అభివృద్ధి కొరకు కృషి చేస్తుందని, అంబేడ్కర్ రాజ్యాంగం ద్వారా ఇచ్చిన హక్కుల వల్ల అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట గ్రామ సర్పంచి కంబాల వీరబాబు, గ్రామ వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె. జానీ, ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చర్ పాలక మండలి మాజీ సభ్యులు నెల్లూరి చంద్రబాబు లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు జామన నాయక్, మొగిలి శ్రీను, భూక్యా సైదానాయక్, వివిధ గ్రామాల నుండి దళిత ఆదివాసీల నాయకులు, స్థానిక ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




**పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో** వైఎస్సార్ కాలనీలో నివాసముంటున్న వేస్ట్ పిక్కర్లకి ఆదివాసీ దినోత్సవం గురించి జిల్లా ప్రతినిధులు తెలిపారు. ప్రకాశం జిల్లా అద్దంకి మండలంలో, పశ్చిమ గోదావరి జిల్లా పెదపాడులో, సత్తెనపల్లి 26వ వార్డులో, ఒంగోలు బలరాం కాలనీలో ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కృష్ణా జిల్లా, గుంటూరు జిల్లా, బాపట్ల జిల్లాలో ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. *

---

# ఆర్థిక అభివృద్ధి సాధించడం ద్వారానే దళిత గిరిజన మహిళా సాధికారత సాధ్యం

– శిఖా కృపావేణి, వెలుగు అసిస్టెంట్ ప్రోగ్రాం మేనేజర్, సత్తెనపల్లి మండలం



దళిత, గిరిజన మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించిన నాడే దళిత గిరిజన మహిళా సాధికారత సాధ్యపడుతుందని సత్తెనపల్లి మండల వెలుగు అసిస్టెంట్ ప్రోగ్రాం మేనేజర్ శిఖా కృపావేణి అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో స్థానిక మండల వెలుగు కార్యాలయంలో దళిత ఆదివాసీ మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సత్తెనపల్లి మండల సమాఖ్య అధ్యక్షురాలు శివమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం దళిత గిరిజన మహిళా సంఘాలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నతి పథకం ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నారని, మంజూరు చేసిన రుణాలతో యూనిట్లు ఏర్పాటుచేసి ఆర్థికంగా ఎదగాలని వారన్నారు. వెలుగు సిసి, బుల్లిబాబు మాట్లాడుతూ బ్యాంకు లింకేజి, శ్రీనిధి, చేదోడు, చేయూత రుణమాపీ ప్రభుత్వం ఇస్తుందని, వాటిని ఉపయోగించుకుని మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని, సంక్షేమం, అభివృద్ధి, రక్షణ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండలని, పిల్లలను బడికి పంపించి అమ్మఒడి పొందాలని, ప్రభుత్వ ఇళ్ళ నిర్మాణం కార్యక్రమంలో డిబిఆర్‌సి ప్రతినిధులు దార్ల సంపూర్ణరావు, దావల ప్రేమ్‌కుమార్, వివిధ గ్రామాల నుంచి మహిళలు పాల్గొన్నారు. *

# ఎస్సీ, ఎస్టీ సహాయక సంఘాలు ఆర్థిక అభివృద్ధి వైపు పయనించాలి

**– టి. మరియమ్మ,** కమ్యూనిటీ ఆర్గనైజర్, మెప్మా

**ఎస్సీ, ఎస్టీలు స్వయం సహాయక సంఘాల ద్వారా అభివృద్ధి చెందాలని, ఒంగోలు మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ టి. మరియమ్మ అన్నారు. ఎస్సీ, ఎస్టీలు స్వయం సహాయక సంఘాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉన్నతి పథకం ద్వారా ఆర్థిక సహాయం పొంది ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెట్ సదుపాయాల యూనిట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా స్వయం సహాయక సంఘాలు ఆర్థిక అభివృద్ధి చెందడానికి ఎక్కువ అవకాశం ఉన్నదని మరియమ్మ తెలియజేశారు.** ఒంగోలు పట్టణ దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కోఆర్డినేటర్ యం. ఆదినారాయణ అధ్యక్షతన ఒంగోలు పట్టణస్థాయి ఎస్సీ, ఎస్టీ స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి గల అవకాశాలపై ఒంగోలు అరవ కాలనీలో మహిళలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ మరియమ్మ పాల్గొని మాట్లాడారు. ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు దళిత ఆదివాసీలకు చాలా ఉపయోగకరమని, చిన్న చిన్న వ్యాపరాలు చేసుకోవడానికి ఎస్‌హెచ్‌ల సభ్యులుగా నగదు సహాయం బ్యాంకుల నుండి పొంది అభివృద్ధి చెందవచ్చన్నారు. అరవ కాలనీలో ఆర్. రమాదేవి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చిన రుణాలను సక్రమంగా కట్టుకోవాలి అన్నారు. ఒంగోలు సిటీ కోఆర్డినేటర్ యం. ఆదినారాయణ మాట్లాడుతూ డిబిఆర్‌సి దళిత ఆదివాసీల సాధికారత కొరకు పని చేస్తున్నదని, స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు మెప్మావారి సహకారంతో (గ్రూపులు) ఏర్పాటు చేశామని, తద్వారా ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి బాటలు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అరవ కాలనీ ప్రజలు, స్థానిక సచివాలయ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు. ◆



---

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఎస్సీ, ఎస్టీ రైతులు అభివృద్ధి చెందాలి

– మేదే వెంకటరమణ, కమ్యూనిటీ మొబలైజర్, డిబిఆర్‌సి

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఎస్సీ, ఎస్టీ రైతులు అభివృద్ధి చెందాలని డిబిఆర్‌సి పల్నాడు జిల్లా కమ్యూనిటీ మొబలైజర్ మేదే వెంకటరమణ తెలిపారు. పల్నాడు జిల్లా, బొల్లవరం గ్రామంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో హార్టికల్చర్ వారి సహకారంతో ఎస్సీ రైతులకు ఒక ఎకరానికి సరిపడా మిరప విత్తనాల ప్యాకెట్లు మరియు కూరగాయ విత్తనాలు అందించారు.**




ఎమ్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డిబిఆర్‌సి ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికై కృషి చేస్తుందని, వీరికి ప్రభుత్వ పథకాలపై అవగాహన లేక ప్రభుత్వ పథకాలను పొందలేకపోతున్నారని అభిప్రాయపడ్డారు. వారికి అవగహన కల్పించి, చైతన్యపరచి, అభివృద్ధిలోకి తీసుకురావడానికి డిబిఆర్‌సి కృషి చేస్తుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లకు ప్రభుత్వ పథకాలు అందేవిధంగా డిబిఆర్‌సి కృషి చేస్తుందని తెలిపారు.

హార్టికల్చర్ సిబ్బంది మాట్లాడుతూ సహజసిద్ధంగా పండించిన పంటలు తినడం వల్ల మంచి ఆరోగ్యం పొందవచ్చని, మనిషి శక్తి సామర్థ్యాలు పెరిగి తొందరగా అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ సమావేశానికి హార్టికల్చర్ సిబ్బంది మరియు స్థానిక ఎస్సీ గ్రామస్థులు పాల్గొన్నారు. ◆



# దళిత ఆదివాసీలకు విద్య ద్వారానే ఉన్నత భవిష్యత్తు

**– మల్లెల చిన్నప్ప,** గుంటూరు జిల్లా కోఆర్డినేటర్, డిబిఆర్‌సి

**విద్య ద్వారానే దళిత, బహుజన వర్గాలకు చెందిన విద్యార్థులకు మేలు జరుగుతుందని డిబిఆర్‌సి గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప తెలిపారు. సత్తెనపల్లి మండలంలోని కంకణాలపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ సెంటర్‌లలో 35 మంది పేద విద్యార్థినీ, విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు.**

ఈ సందర్భంగా చిన్నప్ప మాట్లాడుతూ విద్యాభ్యాసానికి మొదటి మెట్టు అంగన్‌వాడీ కేంద్రాలు లని, ఇక్కడ చిన్న పిల్లలకు అన్ని వసతులూ సమకూర్చిననాడే బాగా చదివి భవిష్యత్తులో ఉన్నతంగా స్థిరపడతారని తెలిపారు.

ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యతను ఇచ్చి కేజీ నుంచి పీజీ వరకు పుస్తకాలు, నోట్ పుస్తకాలు, డ్రెస్, షూ అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని బాగా చదవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంబేద్కర్ గురుకులాల్లో, కస్తూరిభా గాంధీ కళాశాలలో నాడు నేడు కార్యక్రమం ద్వారా బాగుచేసి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు స్వర్ణలత, రమాదేవి, దావల ప్రేమ్‌కుమార్, దార్ల సంపూర్ణరావు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. *

# కలల సాకారం విద్యతోనే సాధ్యం

**– జె. మంజుల,** గుంటూరు సిటి కోఆర్డినేటర్, డిబిఆర్‌సి

**కన్న కలలు సాకారం కావాలంటే విద్యతోనే సాధ్యమని గుంటూరు సిటీ కోఆర్డినేటర్ మంజుల తెలిపారు. గుంటూరు పట్టణంలో సంతోష్ నగర్‌లో నివాసముంటున్న చెంచు తెగకు చెందిన 35 కుటుంబాల వారు గత 40 సంవత్సరాలుగా కనస అవసరాలైన తిండి, గుడ్డ, గూడు కూడా లేని దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారని, చదువంటే కూడా తెలియని జాతులను చైతన్యపరచాలంటే పిల్లలకు చదువొక్కటే మార్గం అని సిటీ కోఆర్డినేటర్ మంజుల అభిప్రాయపడ్డారు.**

డిబిఆర్‌సి సహకారంతో పిల్లలను స్కూలులో చేర్పించుటకు అవసరమైన పత్రాలను ఏర్పాటుచేసి స్కూల్‌లో సుమారు 25 మంది పిల్లలను పాఠశాలలో చేర్పించామని, మరికొంతమంది విద్యార్థుల ను సోషల్ వెల్ఫేర్ డిడి గారి సూచన మేరకు పిల్లలను హాస్టల్‌లో చేర్పించి నిరంతరం సందర్శించి పిల్లలను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. చెంచు తెగకు చెందిన అక్కమ్మ మాట్లాడుతూ, మా



జీవన స్థితిని చూసి, వేషధారణను చూసి ఎవరూ మమ్మల్ని దగ్గరకు రానిచ్చేవారు కాదని, మా కష్టాలు చూసి మాకు సహాయం చేస్తున్న డిబిఆర్‌సికి ధన్యవాదాలు అని తెలిపారు. మా కుటుంబాల్లో ఎవరూ చదువుకలేదని, అలాంటి వారికి బడిని పరిచయం చేసి ఈ రోజు పిల్లల్ని మేము బడికి పంపగలుగుతున్నామని తెలిపారు. ఈ అవగాహనా కార్యక్రమంలో చెంచు తెగకు చెందిన స్త్రీ, పురుషులు మరియు పిల్లలు సుమారు 30 మంది పాల్గొన్నారు. *

# వేస్ట్ పిక్కర్స్ కో-ఆపరేటివ్ సొసైటి సర్వసభ్య సమావేశములు




శామ్యూల్ అనికుమార్ గారితో వేస్ట్ పిక్కర్స్ కోఆపరేటివ్ సొసైటి సభ్యులు, డిబిఆర్‌సి ప్రతినిధులు

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా అరండల్‌పేట లోని ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ సమావేశ మందిరంలో వేస్ట్ పిక్కర్ల పరస్పర సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్ యొక్క సర్వసభ్య సమావేశము నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రోగ్రాం మేనేజర్ శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ సంఘంలోని ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం మనమందరం కలిసి కృషి చేయాలని కోరారు. వేస్ట్ పిక్కర్ల పరస్పర సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్ సర్వసభ్య సమావేశములు గుంటూరు, విజయవాడలలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాలలో సొసైటి అభివృద్ధికి గల అవకాశాలు, ప్రస్తుత పనితీరు, సంస్థ ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించిన అంశాలను గురించి చర్చించారు.**

శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్లు అందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే సంపాదించిన ప్రతి రూపాయిలో కొంత ఆదా చేసుకోవాలని సూచించారు. అందులో భాగంగా వేస్ట్ పిక్కర్ల సంక్షేమం కొరకు రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కో-ఆపరేటివ్ సొసైటి ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

కో-ఆపరేటివ్ సొసైటి ప్రెసిడెంట్ పాలపర్తి అక్కమ్మ మాట్లాడుతూ సర్వసభ్య సమావేశాలు నిర్వహించడం వల్ల సొసైటి గురించి వేస్ట్ పిక్కర్లు అందరికీ అర్థమయ్యే రీతిలో అన్ని అంశాలను చర్చించడం మరియు సొసైటి అభివృద్ధికి చేయవలసిన కార్యక్రమాల ప్రణాళికను రూపొందించుకోవడం చాలా ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో అన్ని ప్రాంతాల వేస్ట్ పిక్కర్లు అందరూ అందులో భాగస్వామ్యం అయ్యేలా కృషిచేయాలని అన్నారు. కో-ఆపరేటివ్ సూపర్‌వైజర్ బి. రమేష్ మాట్లాడుతూ ఇప్పటివరకూ 450 మంది కోఆపరేటివ్ సభ్యులు ఉన్నారని, ఇంకా ఎక్కువ మందిని ఇందులో భాగం అయ్యేలా కృషి చేస్తామని తెలిపారుమీ సమావేశంలో కమ్యూనిటీ మొబిలైజర్ రవితేజ, మంజుల మరియు సొసైటి సభ్యులు పాల్గొన్నారు. *




విజయవాడలో నిర్వహించిన వేస్ట్ పిక్కర్స్ కో-ఆపరేటివ్ సొసైటి సమావేశంలో సొసైటి సభ్యులు, డిబిఆర్‌సి ప్రతినిధులు

**ఎన్.టి.ఆర్. జిల్లా విజయవాడలో** జరిగిన సమావేశంలో కో-ఆపరేటివ్ సూపర్‌వైజర్ వై. సి.ఎన్ మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒకర్క వేస్ట్ పిక్కర్ కో-ఆపరేటివ్‌లో భాగం అయ్యేలా కృషి చేస్తామని, ప్రస్తుతం అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కో-ఆర్డినేటర్ జె. రమాదేవి, సిటి కో-ఆర్డినేటర్ దేవలక్ష్మి, సొసైటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. *

# వివిధ జిల్లాలలో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై నిర్వహించిన అవగాహనా కార్యక్రమాలు




### ప్రకాశం జిల్లా, ముండ్లమూరు మండలంలో ...

ఎస్సీ, ఎస్టీ రైతులకు వ్యవసాయాభివృద్ధి పథకాలపై నిర్వహించిన అవగాహనా సదస్సులో పాల్గొన్న జిల్లా కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు, కమ్యూనిటీ మొబలైజర్ వెంకట్రావ్, వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు



### ఎన్టీఆర్ జిల్లా, విజయవాడలో...

వేస్ట్ పిక్కర్లకు ఆరోగ్యం, పరిశుభ్రతపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కో-ఆర్డినేటర్ జామి రమాదేవి, సిటీ కో-ఆర్డినేటర్ వై.సి.ఎన్. మూర్తి, కమ్యూనిటీ మొబలైజర్, దేవలక్ష్మి, వేస్ట్ పిక్కర్లు పాల్గొన్నారు.



### గుంటూరు జిల్లా, తెనాలిలో...

వేస్ట్ పిక్కర్లకు ఈ-శ్రమ్ పథకంపై అవగాహన మరియు నమోదు కార్యక్రమం లో పాల్గొన్న స్థానిక కార్మిక శాఖ అధికారులు శ్రీ వినయ్, శ్రీ సుభాని, అడ్వకేట్ శ్రీ బసవయ్య, తెనాలి సిటి కో-ఆర్డినేటర్ బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.




### పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలంలోని ఫణిదం గ్రామంలో..

దళిత ఆదివాసి మహిళలకు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న స్థానిక సచివాలయ సిబ్బంది, మేడే వెంకటరమణ, మహిళలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి బడ్జెట్ సమావేశాలు

**ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు పక్కదారి పట్టకుండా సక్రమంగా అమలు చేయాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి. రమణమూర్తి అన్నారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేట విజయ రెసిడెన్సి కాన్ఫరెన్సు హాల్లో జిల్లా స్థాయి సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకి దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఉమ్మడి గుంటూరు జిల్లా కన్వీనర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షత వహించారు.**

డా॥ రమణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత గిరిజన పిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్లో తగిన అవకాశాలు కల్పించాలని, గురుకులాల్లో సరైన అవకాశాలు లేక ఆడ పిల్లలు ఇబ్బంది పడుతున్నారని, ఎస్సీ, ఎస్టీ పిల్లలు పైచదువులు చదువుకోవాలంటే డిగ్రీ గురుకులాలు ఏర్పాటుచేయాలని అన్నారు. డిబిఆర్‌సి రీసెర్చ్ కోఆర్డినేటర్ డా॥ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీలకు కేటాయించిన బడ్జెట్లో 80 శాతం నిధులు ఖర్చు చేశారని, ఎస్టీలకు కేటాయించిన నిధులు పూర్తిగా ఖర్చు పెట్టకుండా 79% మాత్రమే ఖర్చు చేశాయని అన్నారు. అలాకాకుండా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం ద్వారా కేటాయించిన నిధులు మొత్తం కూడా ఆయా వర్గాలకు పూర్తిగా ఖర్చు చేయాలని వారనానరు. కమ్యూనిటీ మొబలైజర్ మేడే వెంకటరమణ మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కొరకు తీసుకువచ్చిన సబ్‌ప్లాన్‌ను సమర్థవంతంగా అమలుచేసి దళిత, ఆదివాసీల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలని కోరారు.

ఈ సదస్సులో దళిత బహుజన హక్కుల పోరాట సమితి నాయకులు గోదా రమేష్‌కుమార్, బహుజన్‌సమాజ్ పార్టీ నాయకులు సంగీతరావు, భూదాల బాబారావు, బహుజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు మోహన్, ఎమ్మార్పీఎస్ నాయకుల ు కడప మోహన్, గుండాల నగేష్, దళిత సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు అమర్నాథ్, క్రాస్ సంస్థ డైరక్టర్ రేపూడి కుమారి, దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ జిల్లా మహిళా కోఆర్డినేటర్లు మేడే వెంకటరమణ, గడ్డిపతి కోటిరత్నం, కందుల జార్జి హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ రూరల్ అభివృద్ధి సంస్థ డైరక్టర్ కందుల జార్జి మరియు జిల్లా వ్యాప్తంగా దళిత గిరిజన సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, ఎన్జీవో ప్రతినిధులు పాల్గొన్నారు. *









నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు జనంకోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు - డా॥ బి. ఆర్. అంబేద్కర్

**విశాఖపట్నం జిల్లా**

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) మరియు ఎపిపిఐ సంయుక్తంగా విశాఖపట్నం జిల్లాలో ఎఎస్ఆర్ కాలనీ, చిన్నమూషినవాడ, ఏకలవ్య కాలనీ, కంచరపాలెం, ఎస్టీ కాలనీ, గిరిజా కాలనీ, వడ్లపూడి, బర్మా కాలనీ, మధురవాడ తదితర ప్రాంతాలలో డిబిఆర్‌సి, వేస్ట్ పిక్కర్లు మరియు వారి పిల్లల సంక్షేమం కొరకు పనిచేస్తున్నాయి.**




# బాలల హక్కుల వారోత్సవాలు

**14 నవంబర్ నుంచి 20 నవంబర్ 2022 వరకు**

వీరు ప్రధానంగా చెత్త కాగితాలు ఏరుకుని అవి అమ్మడం ద్వారా వచ్చిన డబ్బులతో జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో వేస్ట్ పిక్కర్ల పిల్లల సంక్షేమం గురించి పట్టించుకునే సమయం లేని కారణంగా పిల్లలు బడులకు పోవడం మానేసి పనులకు పోతున్నారు. ఇది గమనించిన డిబిఆర్‌సి పిల్లలను బడులకు పంపాలనే లక్ష్యంతో సుమారు 8 గ్రామాల్లో బాలల విజ్ఞాన కేంద్రాలు (ఓఎల్‌సీ) స్థాపించింది. ఈ సెంటర్లలో చదువుకుంటే కలిగే ఉపయోగాలను గురించి పిల్లలకు మరియు వారి తల్లిదండ్రులకు నిరంతరం అవగాహనను కల్పిస్తూ డిబి ఆర్‌సి వారిని చైతన్యం చేస్తున్నది. ఈ ఓఎల్‌సీ లలో పిల్లలకు చదువు చెప్పడం, హోం వర్క్ చేయించడం, ఆటలు, పాటలు మొదలైన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా చేస్తున్నది. అందుకొరకు అనుభవం కలిగిన టీచర్లను నియమించి నిత్యం పర్యవేక్షణ సక్రమంగా జరిగేలా చేస్తున్నది. ఓఎల్‌సీ లలో బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహ వ్యవస్థల గురించి, ఆరోగ్య పరిశుభ్రత, బాలల హక్కులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మొదలైనవాటి గురించి అవగాహన కల్పిస్తారు.



డిబిఆర్‌సి ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా 14 నవంబర్ 2022 నుంచి 20 నవంబర్ 2022 వరకు చైతన్య ర్యాలీలను నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదాన్ని గుర్తుచేస్తూ అన్ని ప్రాంతాలలో అవగాహనా ర్యాలీలను నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో సమాజంలో జరుగుతున్న లైంగిక వేధింపులను, గుడ్‌టచ్,చ బ్యాడ్‌టచ్ మొదలైన అంశాలను గురించి వివరించి సంబంధిత అధికారులకు ఎలా పిర్యాదు చేయాలో తెలియజేసి తల్లిదండ్రులకు ఈ అంశాలపై అవగాహనను కల్పించారు.



ఆరోగ్యంపై అవగాహనను కల్పిస్తూ ఆరోగ్యం, పౌష్టికాహారం మొక్క ప్రాధాన్యత, పౌష్టికాహార లోపం వల్ల కలిగే నష్టాలు గురించి వివరించారు. విద్య వల్ల ప్రయోజనాలు, జీవితంలో విద్య ఎటువంటి మార్పు తీసుకువస్తుందో, విద్య వల్ల సమాజంలో లభించే గుర్తింపును గూర్చి తెలియజేశారు. భారత రాజ్యాంగంలో మనకు ఇచ్చిన హక్కులు ఎలా కాపాడుకోవాలో తదితర అంశాల్ని పిల్లలకు, వారి తల్లిదండ్రులకు వివరించారు.

**వారోత్సవాల్లో భగంగా పిల్లలకు క్విజ్ కార్యక్రమం నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అన్ని ఓఎల్‌సి సెంటర్ల విద్యార్థులు, టీచర్లు, వాలంటీర్లు, స్థానిక ప్రజలు మరియు డిబిఆర్‌సి ప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.** *

# వేస్ట్ పిక్కర్ల సంక్షేమం ప్రతి ఒక్కరి బాధ్యత

**- కుంభా రవిబాబు,** రాష్ట్ర ఎస్టీ కమీషన్ ఛైర్మన్




**దుర్భరమైన జీవితాలను అనుభవిస్తున్న సఫాయి కర్మచారుల కుటుంబాలకు రాష్ట్ర ఎస్టీ కమీషన్ అండగా వుంటుంది అని, వారి సంక్షేమం మనందరి బాధ్యత అని రాష్ట్ర ఎస్టీ కమీషన్ ఛైర్మన్ కుంభా రవిబాబు తెలియజేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రభుత్వాలు, సమాజము విస్మరించడమే సఫాయి కర్మచారుల ప్రస్తుత స్థితికి కారణమని అన్నారు.**

**విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో నగరాలలో పట్టణాలలో దుర్భరమైన పరిస్థితుల్లో జీవిస్తున్న సఫాయి కర్మచారులకు జనవరి 30వ తేదీన రాష్ట్ర సదస్సు నిర్వహించారు.**

రోడ్డు ప్రక్కన, ఊరి చివరన డేరాలలో నివసిస్తూ అందరూ పనికిరావని పడవేసిన చెత్తను సేకరించి వాటిని అమ్ముకుని తమ జీవితాలను కొనసాగిస్తున్న వేస్ట్ పిక్కర్ల సంక్షేమానికి అవసరమయిన నిధుల కొరకు ముఖ్యమంత్రిని, కేంద్ర మంత్రుల ను కూడా కలిసి మాట్లాడతానని హామీ ఇచ్చారు. వేస్ట్ పిక్కర్లు జీవిస్తున్న ప్రతి మారుమూల ప్రాంతాన్ని సందర్శించి సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగానికి తగు ఆదేశాలు ఇస్తామని తెలియజేశారు. వేస్ట్ పిక్కర్ల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ఎస్టీ కమీషన్ ఎప్పుడు తోడుగా ఉంటుందని, ఏ సమస్య ఉన్నా వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్టీ కమీషన్ ఛైర్మన్ మాట్లాడుతూ, సమాజంలో వేస్ట్ పిక్కర్లు అంటే చిన్నచూపు ఉందని, వారిని అభివృద్ధిపరచి సమాజంలో భాగం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

**డిబిఆర్‌సి ప్రధాన కార్యదర్శి అల్లడి దేవకుమార్** మాట్లాడుతూ దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గత 5 సంవత్సరాల నుండి వేస్ట్ పిక్కర్ల జీవితాలలో మార్పు కోసం పనిచేస్తోంది అని, మొదట్లో కనీసం ఎవరికీ ఎటువంటి గుర్తింపు కార్డులు కూడా లేని పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం వారు డిబిఆర్‌సి పనిచేసే అన్నిచోట్లా ఆధార్ కార్డులు వున్నాయి అని తెలియజేశారు. అందరిలాగే వేస్ట్ పిక్కర్లు కూడా రాజ్యాంగ హక్కులు పొందేలా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కృషి చేస్తుందని తెలియజేశారు.

**రాష్ట్ర సమాచార కమీషనర్ శామ్యూల్ జోనాథన్** మాట్లాడుతూ అణచివేయబడ్డ వర్గాల సంక్షేమం, రాజ్యాంగం యొక్క సామాజిక మరియు ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. ఎవరూ గుర్తించని, కనీసం మనుషులుగా కూడా చూడని వేస్ట్ పిక్కర్లను గుర్తించి అక్కున చేర్చుకున్న డిబిఆర్‌సి ప్రత్యేక ధన్యవాదాలు అని, భవిష్యత్‌లో చేసే ప్రతి కార్యక్రమంలో తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.



**విజయవాడ అడిషనల్ కమీషనర్ ఆఫ్ పోలీస్ మోకా సత్తిబాబు** మాట్లాడుతూ విద్యని ఆయుధంగా చేసుకుని అణచివేయబడ్డ వర్గాలు తమ విముక్తి సాధనకు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయం కోసం పనిచేస్తున్న డిబిఆర్‌సి సేవలు అభినందనీయం అని, పిల్లల చదువుకోసం ప్రత్యేకంగా "బాలల విజ్ఞాన కేంద్రాలు" (ఓ.ఎల్.సి.) నిర్వహించడం చాలా ఆనందకరం అని అన్నారు. వేస్ట్ పిక్కర్లను ఎవరైనా బాధించినా, ఇబ్బంది పెట్టినా, తనని సంప్రదించాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

**విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు** మాట్లాడుతూ ఎక్కడ ఉంటారో, ఏమి తింటారో తెలియని వాళ్ళను దగ్గరకు తీసుకుని వారికి కావాల్సిన కనీస అవసరాలు తీర్చే దిశగా అడుగులు వేస్తున్న దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రతినిధుల కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. వై.ఎస్.ఆర్. కాలనీ, రాజరాజేశ్వరీ పేటలో 118 మంది వేస్ట్ పిక్కర్లకు సబ్‌ప్లాన్ నిధుల నుండి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఇళ్ళను నిర్మించి ఇచ్చామని, బడుగు బలహీన వర్గాల కోసం మన ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేస్తుందని తెలియజేశారు. నక్కల కమ్యూనిటీకి చెందినవారు అందరికీ కుల ధృవీకరణ పత్రాలను ఇవ్వడం జరిగింది అని తెలియజేశారు. ఆధార్ కార్డులు లేని వాళ్ళు ఎంతమంది వున్నా అందరికీ ఆధార్ కార్డులు వచ్చేలా కృషి చేస్తామన్నారు. కనీస అవసరాలకు అవసరమైన గుర్తింపు కార్డులు పొందడం అందరి హక్కు అని, అందరికీ కావల్సిన కనీస సౌకర్యాల్ని ఏర్పాటుచేసే




రాష్ట్రస్థాయి సఫాయి కర్మచారుల సమ్మేళనంలో ప్రసంగిస్తున్న విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు శ్రీ **మల్లాదివిష్ణు**



రాష్ట్రస్థాయి సఫాయి కర్మచారుల సమ్మేళనానికి వివిధ జిల్లాల నుంచి హాజరైన వేస్ట్ పిక్కర్లు



సదస్సులో తమ సమస్యలపై మాట్లాడుతున్న వేస్ట్ పిక్కర్ల ప్రతినిధులు

బాధ్యత మాది అని తెలియజేశారు. అందరూ ధైర్యంగా వుండాలని, ఏ అవసరం వచ్చినా వారికి అందుబాటులో వుంటామని తెలియజేశారు.



వేస్ట్ పిక్కర్ల పిల్లల సాంస్కృతిక ప్రదర్శన

**డిబిఆర్‌సి ప్రోగ్రాం మేనేజర్ శామ్యూల్ అనిల్‌కుమార్** మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్‌ల జీవన స్థితిగతులను మార్చడం కోసం, వారి కుటుంబాల అభివృద్ధి కోసం డిబిఆర్‌సి ఎంతో కృషి చేస్తోందని తెలియజేశారు. బ్రతుకుతెరువు కోసం ప్రత్యామ్నాయ జీవన పద్ధతుల కోసం డిబిఆర్‌సి తరపున బల్లబండ్లు పంపిణీ చేశామని, పిల్లల చదువుకోసం "బాలల విజ్ఞాన కేంద్రాల" ను ఏర్పాటు చేశామని తెలిపారు. వేస్ట్ పిక్కర్‌ల పిల్లలు మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని, డిబిఆర్‌సి అందుకు కృషి చేస్తుందని అన్నారు. చెత్త సేకరించి, దానిని చెత్త కొనుగోలు దుకాణం (స్క్రాప్ షాప్) లలో అమ్మి ఆ డబ్బుతో జీవిస్తున్న క్రమంలో ఆ షాపుల ద్వారా తక్కువ ధర లభిస్తోందని వారు డి.బి.ఆర్.సి. కి తెలియజేయడం జరిగింది. ఆ సందర్భంగా డిబిఆర్‌సి స్వంతంగా చెత్త కొనుగోలు దుకాణాన్ని ఏర్పాటుచేసి వేస్ట్ పిక్కర్లు సేకరించిన చెత్తను మంచి ధరకు కొని, వేస్ట్ పిక్కర్లకు అధిక ఆదాయం వచ్చేందుకు కృషి చేస్తుందని తెలిపారు.

**డిబిఆర్‌సి ట్రైనింగ్ కోఆర్డినేటర్ హేమలత** మాట్లాడుతూ కనిపించని వెలివేతకు గురిఅవుతూ సమాజంలో భాగంకాని, చిత్తు కాగితాలు ఏరుకుని జీవిస్తున్న వేస్ట్ పిక్కర్లకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ చేదోడువాదోడుగా వారిని అక్కున చేర్చుకుని తోడుగా వుంటుందని తెలిపారు.

**కమ్యూనిటీ లీడర్ హరికృష్ణ** మాట్లాడుతూ దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఇచ్చిన ప్రోత్సాహంతో మా పిల్లలు అందరూ స్కూల్‌కు వెళ్తున్నారు, మా వేస్ట్ పిక్కర్లు అందరికీ ఇళ్ళ పట్టాలు వచ్చాయన్నారు. అయితే వారు అనుభవించే కష్టాలను అధికారుల వద్దకు తీసుకువెళ్ళాలని విజ్ఞప్తి చేశారు. మాకు సమాజం గురించి అవగాహన కల్పించి, మమ్మల్ని ఒక ముఖ్య సంఘంగా వుంచిన డిబిఆర్‌సి కి కృతజ్ఞతలు తెలియజేశారు. మాకు కనీస అవసరాలైన ఇళ్ళు, తినటానికి తిండ, సరిపడా పనిని శాశ్వతంగా కల్పించాలని అధికారులకు తమ బాధను వ్యక్తం చేశారు. మేము ఎదుర్కొంటున్న పరిస్థితి మా పిల్లలకు రాకూడదు అని కోరుకుంటున్నామని, ఇక్కడ వున్న పెద్దలందరూ మా పరిస్థితిని గురించి ఆలోచించాలని కోరారు. సమావేశం అనంతరం కృష్ణా జిల్లా DTWO రుక్మందయ్య గారిని డిబిఆర్‌సి సభ్యులు ఘనంగా సన్మానించారు.

**ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాల నుండి 400 మంది వేస్ట్ పిక్కర్లు, డిబిఆర్‌సి ప్రతినిధులు, బాలల విజ్ఞాన కేంద్రాల (బి.ఎల్.సి.) టీచర్లు మొదలైనవారు పాల్గొన్నారు.** ✱



ఏ కారణం లేకుండా ఇతరులు నిన్ను విమర్శిస్తున్నారంటే నీవు చేసే పనిలో విజయం సాధిస్తావని అర్థం - డా॥ బి. ఆర్. అంబేద్కర్

# రైతు ఉత్పత్తిదారుల సంఘాలపై అవగాహన కొరకు "ఎమ్-టొమాటో ఫెడరేషన్"ను సందర్శించిన డిబిఆర్‌సి బృందం



ఎమ్-టొమాటో ఫెడరేషన్ ఆఫీసును సందర్శించిన డిబిఆర్‌సి బృందం - మదనపల్లి, చిత్తూరు జిల్లా

**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గత 20 సంవత్సరాల నుండి దళిత ఆదివాసీ రైతుల అభివృద్ధి కొరకు పనిచేస్తోంది. ఈ క్రమంలో దళిత ఆదివాసీల ఆర్థికాభివృద్ధి కొరకు "రైతు ఉత్పత్తిదారుల సంఘం" (ఎఫ్.పి.ఒ)లు ఏర్పాటు చేయాలని మరియు ఏర్పాటుచేసిన సంఘాలను సమర్ధవంతంగా నిర్వహించాలనే ఉద్దేశ్యంతో డిబిఆర్‌సి సభ్యులకు రెండు రోజులపాటు రైతు ఉత్పత్తిదారుల సంఘం గురించి పూర్తి అవగాహన కల్పించాలని డిబిఆర్‌సి టీం ఫిబ్రవరి 13, 14 తేదీలలో మదనపల్లి లోని ఎమ్-టొమాటో ఫెడరేషన్‌ను సందర్శించడం జరిగింది.** ఈ కార్యక్రమంలో ఏలూరు, గుంటూరు, పల్నాడు, బాపట్ల మరియు ప్రకాశం నుండి మొత్తం 8 మంది సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి వ్యవసాయ మార్కెట్, మర్యాదరామన్న పట్నం ఎఫ్.పి.ఒ. సందర్శన, ఎమ్-టొమాటో ఫెడరేషన్ ఆఫీసు సందర్శన, కొండయ్యగారి పల్లెలో గ్రామ రైతు సంఘాల సందర్శన ఎపి మాస్ ఎన్జీఓ మధుసూధనరెడ్డి గారితో ముఖాముఖి కార్యక్రమం, నిమ్మనపల్లి ఎఫ్.పి.ఒ. సందర్శన చేయడం జరిగింది.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ సందర్శన :

ఫిబ్రవరి 13వ తేదీన డిబిఆర్‌సి టీం మదనపల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డుని సందర్శించారు. ఈ యార్డు ఆసియా ఖండంలోనే అతి పెద్ద మార్కెట్‌గా పేరుగాంచింది. మదనపల్లి మరియు చుట్టుపక్కల గ్రామాలతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి టమోటాను మదనపల్లికి తీసుకువచ్చి ఈ యార్డుల్లో వేలంపాట ద్వారా అమ్ముకుంటారు. మదనపల్లిలో టమోటా పంటను ఎక్కువగా పండిస్తారు. ప్రధానంగా తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్‌ల నుండి రైతులు టమోటాలను మదనపల్లి మార్కెట్‌కు తెచ్చి ఏజెన్సీల ద్వారా అమ్ముకుంటారు. ఇక్కడ



మదనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించిన డిబిఆర్‌సి బృందం




మర్యాదరామన్న పట్నం ఎఫ్.పి.ఒ. సందర్శన

కస్టమర్ కొనుక్కునేటప్పుడు ఒకే రేటు ఉండదు. ప్రతి రోజూ రేటు మారిపోతుంది. ఇక్కడ టమోటాలను మండీలు అనగా ఏజెన్సీ మార్కెట్‌లో అమ్ముతారు. ఏజెన్సీలు కమీషన్ తీసుకుని వేలంపాట నిర్వహిస్తారు. ప్రధానంగా ఇక్కడ 3 రకాల వెరైటీ టమోటాలు దొరుకుతాయి. అవి సాహూ, అభినవ్, 448 రకాలు అందుబాటులో వుంటాయి.

ఎపి మాస్ ప్రతినిధి మధుసూదన రెడ్డితో ముఖాముఖి కార్యక్రమంలో ఎపి మహిళా అభివృద్ధి సొసైటిని స్థాపించి ఇప్పటికి 22 సంవత్సరాలు పూర్తి అయ్యింది అని, మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చి వారిని ఆర్థికంగా అభివృద్ధిపరచాలనే లక్ష్యంతో ఎఫ్.పి.ఒ. స్థాపించి, అందుకొరకు పనిచేస్తున్నామని తెలిపారు. మొదటగా ఎఫ్‌పిఒ టొమాటోపై చేసి అనంతరం అన్ని వ్యవసాయ ఆధారిత పంటల్ని కూడా ఇందులో భాగం చేశామని తెలిపారు. జర్మనీ వారి ఆర్థిక సహాయం ద్వారా 8 ఎఫ్‌పిఒ ల ను ప్రారంభించి, అన్ని కులాల, మతాల వారిని ఈ ఎఫ్‌పిఒ లలో భాగస్వామ్యం చేశామని తెలిపారు.

మర్యాదరామన్న పట్నం ఎఫ్‌పిఒ సందర్శనలో 7 గ్రామ సంఘాలను ఏర్పాటు చేశారు. ఇందులో 1322 మంది సభ్యులు వున్నారు. ఇక్కడ 1322 మంది పొదుపులు కట్టుకుంటూ అభివృద్ధి దిశగా అడుగు ముందుకు వేస్తున్నారు. ఈ ఎఫ్‌పిఒ లో మొత్తం బోర్డు ఆఫ్ డైరక్టర్స్ 7గురు వున్నారు. ఈ 7 గురిని అందులో వున్న సభ్యులు ఎన్నుకుంటారు. ఈ ఎఫ్‌పిఒ దగ్గర విత్తనాలు, అన్ని రకాల ఎరువులు, పురుగు మందులు అందుబాటులో వున్నాయి. ఇవి అమ్మడానికి ఎఫ్‌పిఒలు లైసెన్స్ కూడా కల్గివున్నాయి. ఎరువులు, పశువుల దాణా ఇలా ప్రతి ఒక్కటి రైతుకు హోల్‌సేల్ ధరకు అందించే విధంగా ఎఫ్‌పిఒలు పనిచేస్తున్నాయి. ★

## డిబిఆర్‌సి ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



**అచ్చంపేట:** సాటి మనిషిని గౌరవించడం, అభిమానించడం ప్రతి ఒక్కరూ అవలరచుకోవాలని మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జాన్ వెస్లి అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మండలంలోని గింజుపల్లిలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 35 మంది నిరుపేద వృద్ధులకు, దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఆర్‌సి జిల్లా కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, మండల కోఆర్డినేటర్ సందెపోగు అశోక్, గ్రామ ఉప సర్పంచ్ నందిగం సంగీతరావు, పీఎంసీ కమిటి ఛైర్మన్ వేవవరపు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. *

## యస్టీ కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించడంలో డిబిఆర్‌సి పాత్ర



**ముండ్లమూరు:** ఊరికి చివరనున్న డంపింగ్ యార్డు వద్ద ఎస్టీ కులానికి చెందిన 30 మంది కుటుంబాల వారు తాత్కాలిక గుడారాల్ని ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. వారికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఈ ప్రాంత ప్రజలు జడ్పిటిసి తాతపూడి మోజెస్ రత్నంరాజు, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కమ్యూనిటీ మొబిలైజర్ వెంకట్రావుకు తెలుపగా వారు విద్యుత్ ఎ.ఇ., జె. భూరాజుతో కలిసి ఎస్టీ కాలనీ గుడిసెల దగ్గరకు వెళ్ళి పరిశీలించారు. ఎ.ఇ., గారు మాట్లాడుతూ అత్యంత దయనీయ పరిస్థితుల్లో నివసిస్తున్న వారికి తోడ్పాటు అందిస్తానని, కరెంట్ లేకపోవడం వల్ల ఎవరూ ఇబ్బందులకు గురికాకూడదని, అదుకు అవసరమైన ఏర్పాట్లు త్వరితగతిన ప్రారంభిస్తామని తెలిపారు. ఈ అంశంపై ఎ.ఇ., మాట్లాడుతూ కాలనీకి 15 కరెంట్ పోల్స్, ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు సుమారు 2 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని, అందుకు తనవంతుగా రూ. 10,000/-లు ఇస్తానని తెలిపారు. జడ్పిటిసి మోజస్ రత్నంరాజు మాట్లాడుతూ ఈ సమస్యను ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ దృష్టికి తీసుకువెళ్ళి కరెంట్, త్రాగునీటి వసతి కల్పిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కాలనీవాసులు మరియు డిబిఆర్‌సి ప్రతినిధి వెంకట్రావు మొదలైనవారు పాల్గొన్నారు. *

## ఉచితంగా రిక్షాల పంపిణీ

**తెనాలి:** పట్టణంలోని యడ్లలింగయ్య కాలనీలో నివాసముంటూ వ్యర్థాల సేకరణ ద్వారా జీవనం సాగించే వ్యక్తులకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ గారు ఉచితంగా రిక్షాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ రిక్షాల ద్వారా వారి జీవనోపాధిని మెరుగుపరచుకొని, ఆర్థికంగా ఎదిగి తద్వారా వారి పిల్లలను చదివించుకుంటూ ఆరోగ్యకరంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు వద్దని, సుస్తీ చేస్తే వెంటనే వైద్యశాలకు వెళ్ళి వైద్య సేవలు పొంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. డిబిఆర్‌సి గత కొంతకాలంగా వేస్ట్ పిక్కర్ల స్థితిగతులను మార్చడం కొరకు పనిచేస్తున్నదని, అందరూ ఆర్థికంగా అభివృద్ధి చెంది, సామాజికంగా మంచి పేరు, గౌరవం పొందాలన్నారు. *





నేను, నా దేశం ఈ రెంటిలో నా దేశమే ముఖ్యమైనది - డా॥ బి. ఆర్. అంబేద్కర్

DBRC Dalit Bahujan Resource Centre
India LABOURLINE 1-800-833-9020
WPC WORKING PEOPLES' COALITION





**దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి)** మరియు **వర్కింగ్ పీపుల్ కొలిజన్** (డబ్ల్యుపిసి) సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇండియా లేబర్‌లైన్ (టోల్‌ఫ్రీ నంబర్: 1800-833-9020) ద్వారా కార్మికులకు, రోజువారీ కూలీలకు, వలస కూలీలకు వారు ఎదుర్కొనే సమస్యలు పరిష్కారం చూపుతుంది. డిబిఆర్‌సి మరియు డబ్ల్యుపిసి విజయవాడ మరియు గుంటూరు కేంద్రంగా కూలీలను గుర్తించి వారు పనిచేసే ప్రదేశాలకు వెళ్ళి వారు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తుంది. డబ్లుపిసి భారతదేశంలో సుమారు 5 రాష్ట్రాలలో కార్మికుల, కూలీల సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తుంది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో డిబిఆర్‌సి తో కలిసి పనిచేస్తున్నది.

**విజయవాడ:** విజయవాడ నగరంలోని సుమారు 15 ప్రాంతాలలో, 25 లేబర్ అడ్డాలను గుర్తించి అక్కడి కూలీలకు అవగాహన కల్పించడం జరుగుతోంది. వీరు ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులు, హోటల్స్‌లో పనిచేసే వర్కర్లు, సెంట్రింగ్ పనిచేసేవారు (చెక్క పని) మొదలైనవారు వున్నారు. వీరు పనిచేసే ప్రదేశాలలో వివిధ రకాల హింసలను ఎదుర్కోవడం మరియు యజమాని సమయానికి కూలీ డబ్బులు ఇవ్వకపోవడం వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరిలో ప్రధానంగా వలస కార్మికులు ఎక్కువ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ వలస కార్మికులు రాజస్థాన్, బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ మొదలైన రాష్ట్రాల నుంచి విజయవాడ మరియు నగర పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటూ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు.

వీరు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్ని గుర్తించిన డిబిఆర్‌సి వాటిని పరిష్కరించే విధంగా పనిచేస్తున్నది. డిబిఆర్‌సి ప్రతినిధి ఈశ్వరప్ప మాట్లాడుతూ ఇప్పటిరకూ సుమారు 1500 మందిని కూలీలను కలిసి హెల్ప్‌లైన్ వల్ల కలిగే ఉపయోగాల్ని గురించి వివరించామని, వీరిలో సుమారు 800 మందికి హెల్ప్‌లైన్ ద్వారా తమ సమస్యల్ని పరిష్కరించుకోవడంలో డిబిఆర్‌సి ప్రముఖపాత్ర పోషించింది అని తెలిపారు. తద్వారా రూ. 1,80,000/-లు బాధితులకు అందేలా డిబిఆర్‌సి కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా 30 మందికి లేబర్ కార్డులను, 40 మందికి ఈ-శ్రమ్ కార్డులను, 15 మందికి జీరో బ్యాలెన్స్ బ్యాంకు ఖాతాలలను ఇప్పించామన్నారు.

**గుంటూరు:** డిబిఆర్‌సి మరియు డబ్లుపిసి ఆధ్వర్యంలో గుంటూరు నగరంలోని సుమారు 20 లేబర్ అడ్డాలను గుర్తించి అక్కడ పనిచేస్తున్న కార్మికులకు అండగా ఉంటేలా ఈ రెండు సంస్థలు పనిచేస్తున్నాయి. ఈ కార్మికులకు అండగా ఉండేలా ఈ రెండు సంస్థలు పనిచేస్తున్నాయి. ఈ కార్మికులు ప్రధానంగా వివిధ ప్రాంతాలు మరియు రాష్ట్రాల నుంచి ఇక్కడకు వచ్చి వల స కార్మికులుగా జీవిస్తున్నారు. ఈ వలస కార్మికులు ప్రధానంగా రాజస్థాన్, బీహార్ ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ మొదలైన రాష్ట్రాల నుంచి మరియు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, ప్రకాశం, శ్రీకాకుళం మొదలైన జిల్లాల నుంచి వలసవచ్చి వివిధ వృత్తులలో పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. గడిచిన రెండు నెలల్లో గుంటూరు అర్బన్ ఏరియాలలో 4 కేసులు పరిష్కరించడంలో డిబిఆర్‌సి ప్రతినిధి ఎమ్. సరేష్ కృషి చేశారు. ఇప్పటివరకూ సుమారు 1500 మందిని కలిసి హెల్ప్‌లైన్ యొక్క ప్రాముఖ్యతను వివరించి అవి ఏవిధంగా కార్మికులకు ఉపయోగపడుతుందో అవగాహనను కల్పించారు. ఇప్పటివరకూ 42 మందికి లేబర్ కార్డులు, 79 మందికి హెల్త్ కార్డుల రిజిస్ట్రేషన్, 16 మందికి ఈ-శ్రమ్ రిజిస్ట్రేషన్ చేయించారు.

ప్రభుత్వ సమన్వయం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరియు డిస్ట్రిక్ట్ లెవల్ లేబర్ డిపార్ట్‌మెంట్‌లు సమన్వయంతో అర్హులైన ప్రతిఒక్క కార్మికుడికి లేబర్ కార్డులు అందజేయడం, కార్మికుల అడ్డాలకు లేబర్ కార్డులు ఇప్పించడం, కార్మికుల అడ్డాలకి లేబర్ ఆఫీసర్‌తో కలిసి సంయుక్త సందర్శనలు (జాయింట్ విజిట్) చేయడం ద్వారా ఇండియా లేబర్‌లైన్ యొక్క ఉపయోగాలు అందరికీ తెలిసేలా పనిచేయడం ప్రధాన ఉద్దేశ్యం.

పోలీస్‌శాఖ సహకారం తీసుకుని కొంతమంది కార్మికుల సమస్యలను పరిష్కరించడం మరియు కార్మిక సంఘాల యూనియన్లతో కలిసి పనిచేయడం, గవర్నమెంట్ ఇచ్చే వివిధ స్కీమ్‌లు మరియు పోస్టాఫీస్ స్కీమ్స్‌ల గురించి కార్మికులకు తెలిపి వారికి అవగాహనను కల్పిస్తున్నారు. *

మార్పు కథ

# మైనర్ జీవితంలో వెలుగు నింపిన డిబిఆర్‌సి



**నా పేరు ఆడిపూడి హెప్సిపాప. నా వయస్సు 17 సంవత్సరాలు. నేను చిన్నప్పటి నుంచి తెనాలి యద్దలింగయ్య కాలనీలో అమ్మమ్మ, తాతయ్య (నాంచారమ్మ, పెద్దముసల య్య) లతో కలిసి వాళ్ళతోపాటు జీవనంకోసం చెత్త కాగితాలు ఏరుకుని జీవిస్తూ ఉండేదాన్ని. ఈ క్రమంలో నాకు ఏసన్న అనే వ్యక్తి పరిచయం అయ్యాడు.**

అతను కూడా చెత్త కాగితాలు ఏరుకొని జీవించేవాడు. ఏసన్న బందర్‌లో నివాసం ఉండేవాడు. అతను పని కొరకు తెనాలి లోని ఆటోనగర్‌కు వచ్చేవాడు. ఈ క్రమంలో మా ఇద్దరికీ పరిచయం ఏర్పడి అది ప్రేమగా మారింది. మేము పెద్దల ఇష్టపూర్వకంగా పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకొని బంధువులకు కూడా తెలియజేశాము. ఏసన్న దూరపు బంధువులకు కూడా తెలియజేశాము. ఏసన్న దూరపు చుట్టము అవ్వడం వల్ల బంధువులు అందరూ పెళ్ళికి అంగీకరించారు.

దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గత 5 సంవత్సరాలుగా తెనాలి మరియు పరిసర ప్రాంతాల్లో దళిత గిరిజనుల అభివృద్ధి కొరకు పనిచేస్తుంది. వారిలో ప్రధానంగా వేస్ట్ పిక్కర్ల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న కారణంగా అక్కడి ప్రజలతో మంచి సంబంధాలు కారణంగా ఈ బాల్య వివాహం గురించి అక్కడి ప్రజలు డిబిఆర్‌సి ప్రతినిధి బందెల రమేష్ దృష్టికి తీసుకురావడంతో అక్కడి గిరిజన ప్రజలను సమావేశపరిచి వారితో బాల్య వివాహం వల్ల కలిగే నష్టం గురించి వివరించడం జరిగింది. యుక్త వయస్సు రాకుండా వివాహం చేసుకోవడం / జరిపించడం చట్టరీత్యా నేరమని అందుకు ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని, అందరూ బాల్య వివాహాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. చిన్న వయస్సులో వివాహం చేసుకోవడం వల్ల పుట్టబోయే బిడ్డల గురించి వారి ఆలనాపాలనా చేసుకునే నైపుణ్యం తల్లికి ఉండాని, తల్ల కూడా చిన్నపిల్లనే కాబట్టి ఆమెకు అనారోగ్య సమస్యలు అధికంగా వస్తాయని మొదలైన అంశాల ం గురించి వివరించడం జరిగింది. అనతరం, సమావేశానికి వచ్చిన పెద్దలు, బంధువులు పెళ్ళి చేసుకోవాలని అనుకున్న హెప్సిపాప మరియు ఏసన్నలతో మాట్లాడి అందరి అంగీకారంతో 2 సంవత్సరాల తరువాత / మైనారిటీ తీరిన తరువాత పెళ్ళి చేసుకోవడానికి అంగీకరించి, 2 సంవత్సరాల తరువాత నాకు 19 సంవత్సరాల వయస్సులో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో పెళ్ళి చేసుకున్నాము.

హెప్సిపాప మాట్లాడుతూ, చదువు లేకపోవడం, సమాజం గురించి అవగాహన లేకపోవడం, ఆరోగ్యం గురించి పూర్తిగా అవగాహన లేని కారణంగా నేను పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకున్నాను. కానీ డిబిఆర్‌సి ప్రతినిధి రమేష్ గారు వివరించిన బాల్య వివాహాల వల్ల కలిగే ప్రమాదాలు / నష్టాలు నాకు కనువిప్పు కల్గించాయి. నా మైనారిటి తీరిన తర్వాత నేను కోరుకున్న వ్యక్తితో పెళ్ళి జరిపించిన అందరికీ ధన్యవాదాలు. నా గురించి, నా ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ కనబర్చిన డిబిఆర్‌సి సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్‌లో తన పిల్లలకు బాల్య వివాహం చేయనని, బాగా చదివిస్తానని హెప్సిపాప తెలిపింది. మా జీవనోపాధిని మెరుగుపరచడం కోసం డిబిఆర్‌సి సంస్థవారు మాకు రిక్షాబండి అవకాశం కల్పించి మా అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నారు. *

## అపరిశుభ్ర వృత్తుల్లో జీవనం కొనసాగిస్తున్న కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్స్ సాధనలో డిబిఆర్‌సి కృషి

**కేంద్ర ప్రభుత్వం** అపరిశుభ్ర వృత్తుల్లో జీవనం కొనసాగిస్తున్న కార్మికుల పిల్లలకు అందిస్తున్న ప్రి-మెట్రిక్ స్కాలర్‌షిప్స్ వారికి అందేలా చేయడంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రముఖపాత్ర పోషించింది. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ - వేస్ట్ పిక్కర్లు, గృహ కార్మికులు స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులు ఆహ్వానించిన క్రమంలో డిబిఆర్‌సి ప్రతినిధులు ఆశాఖ ఉన్నతాధికారులను కలిసి తాము పనిచేస్తున్న ప్రాంతాలలో ఆయా వృత్తులలో నివసిస్తున్న వారికి ఈ పథకంపై అవగాహన కల్పించి వారిచేత దరఖాస్తులు చేయిస్తామని తెలియజేసి తదనంతరం ఆయా ప్రాంతాలలో ప్రత్యేక సమావేశములు నిర్వహించి, ప్రకాశం, పల్నాడు, బాపట్ల, గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, విశాఖపట్నం జిల్లాలలోని సుమారు 1500 విద్యార్థినీ విద్యార్థుల చేత దరఖాస్తు చేయించడం జరిగింది. సాంఘిక సంక్షేమ శాఖ రాష్ట్ర వ్యాప్తంగా తమకు అందిన సుమారు 3000 మంది విద్యార్థుల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ ఒక్కొక్కరికీ రూ.1800/-ల చొప్పున 2023, మార్చి నెలలో పిల్లల తల్లిదండ్రుల బ్యాంక్ అకౌంట్‌లో జమచేశారు. డిబిఆర్‌సి గత 3 సం॥లుగా నిరంతరంగా చేస్తున్న ప్రయత్నాలు ఫలించాయి. ఉన్న అవకాశాలను అర్హులైన వారి దరిచేరడంతో వారి ఆనందాన్ని వ్యక్తం చేసి తమ పిల్లల చదువులను కొనసాగించడానికి ముందుకొస్తున్నారు. *

# బుడంపాడు యానాదులకు వెన్నుదన్నుగా నిలిచిన డిబిఆర్‌సి

మార్పు కథ

**గుంటూరు నగరానికి 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న బుడంపాడు అనే గ్రామంలో ఎస్టీ యానాది కులానికి చెందినవారు సుమారు 80 కుటుంబాలవారు నివసిస్తున్నారు. వీరు గత 25 సంవత్సరాలు నుండి ఈ గ్రామంలోనే జీవిస్తున్నారు. వీళ్ళందరూ ప్రధానంగా బుడంపాడు మరియు చుట్టుపక్కల గ్రామాల్లోని పంట పొలాల్లో ఎలుకలు పడుతూ వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తూ జీవనాన్ని కొనసాగిస్తూ బ్రతుకుతున్నారు. వీళ్ళు సరైన విద్య, ఉపాధి లేక తమ సమస్యల్ని కూడా చెప్పలేని దీన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.**

దీని ఫలితంగా వారి ప్రధాన సమస్యలను కూడా ఎవరికీ చెప్పలేక, ఏ అధికారిని కలవలేక తమ సమస్యలను తామే అనుభవిస్తూ, భరిస్తూ ఉన్న తరుణంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రతినిధి వి. రవితేజ 2022 జనవరిలో బుడంపాడులో ఉన్న యానాదులు నివసిస్తున్న ప్రాంతాన్ని సందర్శించి, అక్కడ వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వారితో వాళ్ళ ప్రధాన సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను గురించి వారికి వివరించి ఆ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళే విధంగా వారిని ప్రోత్సహించి వారికి డిబిఆర్‌సి గురించి వివరించడం జరిగింది.

వీళ్ళు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలలో ఇళ్ళ సమస్య, ఇంటి రిజిస్ట్రేషన్‌ల సమస్య, మంచినీటి సమస్య, మరుగుదొడ్ల సమస్య, పిల్లలకు విద్యా సమస్య, వ్యక్తిగత మరుగుదొడ్లు లేక చిన్నపిల్లలు, మహిళలు సామాజికంగా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటూ, చెప్పుకోలేని బాధను అనుభవిస్తున్నారు. వీరి గృహాలు చాలా పాతవి మరియు చిన్నవి కావడం వల్ల వర్షం వచ్చినప్పుడు ఇళ్ళు కారడం వల్ల పిల్లలు నిద్ర పోవడానికి, కనీసం కూర్చోవడానికి కూడా ఇంట్లో అనువైన పరిస్థితి లేదు. నిద్రపోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. అక్కడ వున్న పిల్లలు మొదట్లో తల్లిదండ్రులతో పాటు పొలం పనికి ఎలుకలు పట్టే బుట్టలు తయారుచేయడం, కొంగలు, పిట్టలు కొట్టడానికి వెళ్ళేవాళ్ళు. వారి భవిష్యత్ గురించి ఆలోచించిన డిబిఆర్‌సి 15 మంది పిల్లలను బడిలో, 10 మంది పిల్లలను హాస్టల్‌లో&, 15 మంది పిల్లలను అంగన్వాడీలో చేర్పించడం జరిగింది. తల్లిదండ్రులలో అవగాహన కల్పించి వారిని ఒప్పించి ఒక టీచర్‌ను ఏర్పాటుచేసి, పిల్లలకు విద్యను అందించాలని ఓఎల్‌సి సెంటర్ ను (బాలల విజ్ఞాన కేంద్రాలు) ప్రారంభించడం జరిగింది. లెర్నింగ్ సెంటర్‌కు ప్రతిరోజు 30 మంది పిల్లలు హాజరు అవుతున్నారు. ఈ సెంటర్ ద్వారా పిల్లలకు చదువు చెప్పించడం, ఆరోగ్యం, పరిశుభ్రత గురించి ఆ ప్రాంతం అంతా అవగాహన కల్పించడం కొనసాగుతున్నది. క్రమంగా బాల కార్మికులు, బాల్య వివాహాలు చాలావరకు తగ్గుతున్నాయి. తల్లిదండ్రులు బాధ్యతగా పిల్లల్ని స్కూలుకి పంపిస్తున్నారు. పిల్లలు కూడా బడికి వెళ్తున్నారు. అలాగే పరిశుభ్రంగా వుంటున్నారు. ఇప్పుడు పిల్లలకి తెలుగు మరియు ఇంగ్లీషు భాషలు నేర్పించడం జరుగుతున్నది. డ్రాయింగ్ స్కూల్లో ఇచ్చే హోమ్ వర్క్ పూర్తి చేయడంలో విద్యా



ఎస్టీ కమీషన్ ఛైర్‌పర్సన్ శ్రీ కుంభా రవిబాబు వారికి వినతిపత్రం ఇస్తున్న డిబిఆర్‌సి ప్రతినిధులు

వాలంటీర్ వారికి సహాయపడుతుంది. అలాగే ఈ సంవత్సర కాలంలో ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, కుల ధృవీకరణ పత్రాలు, ఇ-శ్రమ్ కార్డులు చాలామందికి లేవు. ఈ అంశాలను దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గుర్తించి స్థానిక అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి, 70 మందికి ఇ-శ్రమ్ కార్డులు, 25 మందికి ఆధార్ కార్డులు, 15 కుటుంబాలకు రేషన్‌కార్డులు, 35 మందికి కుల ధృవీకరణ పత్రాల ను ఇప్పించడం జరిగింది. బుడంపాడులో వున్న ప్రతిఒక్క సమస్య గురించి పరిశీలించి, అక్కడ వున్న గిరిజనులందరికి అండగా వుండి మేమున్నాము అనే భరోసా కల్పించి వారికి అండగా నిలబడడం జరిగింది. బుడంపాడు ప్రజలకు ఏ సమస్య ఉందో ఆ సమస్యను సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి వివరించి, పరిష్కారం కొరకు డిబిఆర్‌సి కృషి చేస్తుంది.

అందులో భాగంగా అక్కడ ఏర్పాటుచేసిన ముఖాముఖి కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్‌పర్సన్ శ్రీ కుంభా రవిబాబు గారిని నవంబర్, 2022న కలిసి, ఆ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్ళి వివరించడం జరిగింది. ఎస్టీ కమిషన్ గారు ఇచ్చిన ఆదేశానుసారం, స్థానిక అధికారులు వెంటనే ఇంటింటికీ వాటర్ కనెక్షన్ ఏర్పాటు చేయడం, పాడయిన ఇళ్ళు అన్నిటికీ మరమ్మత్తులు చేయించడం, అందరి ఇళ్ళకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించడం జరిగింది. డిబిఆర్‌సి చేసిన కృషికి బుడంపాడు గిరిజనులు చాలా ఆనందంగా ఉన్నారు. మా గురించి ఎవరూ ఇంతలా ఆలోచించలేదు. మా పిల్లల గురించి మా ప్రతి ఒక్క సమస్యను గురించి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కృషి చేస్తూనే ఉంది. డిబిఆర్‌సి చేసిన మంచి పనికి బుడంపాడు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. *



# "దళిత గిరిజనుల సమగ్రాభివృద్ధి" ప్రభుత్వం బాధ్యత

Budget watch

– **కొరివి వినయకుమార్,** వ్యవస్థాపక అధ్యక్షులు, దళిత బహుజన ఫ్రంట్

**దళిత గిరిజన సంఘాలు సమగ్రమైన ప్రణాళికతో ఉన్నప్పుడు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి సాధించ వచ్చని దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయకుమార్ అభిప్రాయపడ్డారు. గుంటూరు లోని హోటల్ రాయల్‌పార్క్ నందు "దళిత గిరిజనుల సమగ్రాభివృద్ధి అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు జరిగినది.**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వినయకుమార్ మాట్లాడుతూ దళిత గిరిజనుల సమగ్రాభివృద్ధి అనే అంశం గురించి మాట్లాడుకునే ముందు మనతో మనం మాట్లాడుకోవాలి అని, మన మందరం ఎన్నో సంఘాలతో పని చేస్తున్నాము. ఎందుకు పని చేస్తున్నాము? ఏ సంఘం ఏమి పని చేయాలి? అసలు సంఘం పని ఏమిటి? సమూహం కోసం ఎందుకు పనిచేయాలి? ఏమి ఆశించి పని చేస్తున్నాము? మనం ఎందుకు సక్సెస్ కాలేక పోతున్నాము? మనం విజయం సాధించలేక పోవడడానికి కారణం.. ఎవరికి కూడా ప్రాపర్ ప్లానింగ్ లేదు అని, చదువుకున్న పిల్లలు కూడా ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో కుటుంబాలను పట్టించుకోవడం లేదు అని, కృతజ్ఞత అనేది అసలు ఎవ్వరికీ లేదు అని అభిప్రాయపడ్డారు.

**ఈ సదస్సులో నాలుగు సెషన్‌లు ఏర్పాటుచేశారు. మొదటి సెషన్‌లో విద్య మరియు వైద్యం అనే అంశంపై డిబిఆర్‌సి రీసెర్చ్ కోఆర్డినేటర్ డా॥ ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించగా, డా॥ ప్రవీణ్ కుమార్ మరియు భగవాన్‌దాస్‌లు వక్తలుగా పాల్గొన్నారు.**

**ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ** పెరుగుతున్న అవసరాల దృష్ట్యా విద్య, వైద్యం ఒక వస్తువు అయిపోయింది అనీ. నాణ్యమైన విద్య, వైద్యం దళిత గిరిజనులకు అందడం లేదు అని తెలియజేశారు. భారతదేశంలో దళిత గిరిజన, బహుజనులే ఎక్కువమంది నిరుద్యోగులుగా ఉన్నారని తెలియజేశారు. 37,725 ప్రభుత్వ హాస్పటల్స్ ఉన్నాయని, అందులో 7,39,024 బెడ్స్ మాత్రమే ఉన్నాయన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 29,899 ఉండగా, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ 5,568, జిల్లా హాస్పటల్స్ 1003, సబ్ డివిజనల్ హాస్పటల్స్ 1255 ఉన్నాయని తెలియజేశారు. ఈ సదుపాయాలతో అందరికీ మెరుగైన వైద్యం అందించడం చాలా కష్టతరంతో కూడుకున్న పని అని అభిప్రాయపడ్డారు.

**డిబిఆర్‌సి డాక్యుమెంటేషన్ కోఆర్డినేటర్ డా॥ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ,** ఆరోగ్యంగా ఉండడం అంటే– శారీరకంగా, మానసికంగా రెండు రకాలుగా ఆరోగ్యంగా వున్నప్పుడే మనిషి నిజమైన ఆరోగ్యవంతుడవుతాడు అని తెలియజేశారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకునే దిశగా దళిత గిరిజన ప్రజలు లేరు అని తెలిజేశారు. సాధారణంగా దళిత గిరిజనుల్లో ఎక్కువ పౌష్టికాహార లోపం ఉంటుంది అని అభిప్రాయపడ్డారు. ఎక్కువమంది దళిత గిరిజనులు చెడు వ్యసనాల పాలవుతున్నారన్నారు. ప్రభుత్వ హాస్పటల్స్‌లో ఎక్కడా కూడా మెరుగయిన వైద్యం అందడం లేదు, అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండడం లేదని అబి ప్రాయపడ్డారు. ఎక్కువ మంది దళిత గిరిజనులు నాటువైద్యం మీద ఆధారపడి బ్రతుకుతున్నారని అన్నారు.

విద్యార్థి నాయకుడు భగవాన్‌రాజు మాట్లాడుతూ, చదువు చాలా కీలకమైనదని, మనం ప్రస్తుతం ఉన్న స్థితి నుంచి మనల్ని




ఒక కీలకమైన స్థితికి చదువు తీసుకువెళ్తుంది అని తెలియజేశారు. అంబేడ్కర్ మహనీయుడు చెప్పినట్టు మన ప్రభుత్వాలు ఉచిత విద్యా సదుపాయాలను అందిస్తే దళిత గిరిజనుల భవిష్యత్తు మారుతుందని తెలియజేశారు. ఎంతోమంది దళిత, గిరిజనుల విద్యార్థులు వివక్షలకి, అట్రాసిటిలకు, లైంగిక దోపిడీలకు భయపడి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో వేల సంఖ్యలో టీచింగ్ పోస్టులు ఖాళీగా వున్నాయి అని, నాడు-నేడు కార్యక్రమం అభివృద్ధి అని చూపిస్తే అది మన చదువులకి ఏ మాత్రం ఉపయోగపడదు అని, పోస్ట్లు ఖాళీ లేకుండా స్టాఫ్ని నియమిస్తే దళిత గిరిజనులకు నాణ్యమైన విద్య లభిస్తుంది అని తెలియజేశారు.

**రెండవ సెషన్లో అసంఘటిత రంగ కార్మికులు, కౌలు రైతులు, వలస కూలీలు అనే అంశంలో డిబిఆర్సి ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షత వహించి, మాట్లాడుతూ**

గ్రామ స్థాయిలో సాగుచేసే రైతుల్లో కౌలు రైతులు ఎక్కువ మంది ఉన్నారు అని, వారిలో ఎక్కువమంది ఎస్సీ, ఎస్టీ వారే వుంటారని అభిప్రాయపడ్డారు. కౌలు రైతులు ఎవరూ కూడా ప్రభుత్వాల నుండి వచ్చే రాయితీలను పొందలేకపోతున్నారు అని, గ్రామ స్థాయిలో రైతులు పెత్తందారుల వలన కౌలు రైతులు చాలా నష్టపోతూ ఉన్నారన్నారు. నాట్లు దగ్గర నుండి నూర్పుడి వరకు పురుగు మందులు ఎప్పుడు వాడాలి అనే అంశంమీద అవగాహన లేక వ్యవసాయంలో చాలా నష్టపోతున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కౌలు రైతులు వారు సాగుచేసే పంటల గురించి గ్రామ స్థాయిలో, రైతు భరోసా కేంద్రాల నుండి సరైన సమాచారం ఇవ్వకపోవడం వల్ల రైతులకు నష్టం జరుగుతోందని అభిప్రాయపడ్డారు.

**కె.ఎల్. యూనివర్శిటి అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ** ఆంధ్రప్రదేశ్లోనే ఎక్కువగా భూములు దళితేతరులకే వున్నాయి అని, దళిత గిరిజనులకు వ్యవసాయ భూములు లేకపోవం వల్లనే వ్యవసాయ కూలీలుగా మిగిలిపోతున్నారని తెలియజేశారు. వ్యవసాయం చేసే వాళ్ళలో వ్యవసాయ రైతులు వున్నారు, వ్యవసాయ కూలీలు ఉన్నారు. 50 శాతం వ్యవసాయ కూలీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ వారే వున్నారన్నారు. కౌలు రైతులకు ప్రభుత్వ సదుపాయాలు అందాలి అంటే రైతు భరోసా కేంద్రాలలో ప్రభుత్వమే ఒక డ్రైవ్ నిర్వహించాలి అని, ఎవరైతే వ్యవసాయం చేయకుండా కౌలుకి భూమి ఇవ్వాలని అనుకుంటారో వారి దగ్గర నుండి ప్రభుత్వం భూమిని తీసుకుని కౌలు రైతులకు ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇచ్చే అవకాశాన్ని కల్పిస్తే అప్పుడు కౌలు రైతులు అందరూ ప్రభుత్వ ఫలాలను పొందే అవకాశాలు ఉంటాయని తెలియజేశారు.

**డిబిఆర్సి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా॥ రమణమూర్తి మాట్లాడుతూ** అసంఘటిత రంగ కార్మికులు, వలస కార్మికులు 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో అవమానాలను, వివక్షతలను ఎదుర్కొంటున్నారని అన్నారు. తరతరాలుగా భారతదేశంలో సిరి సంపదలు ఉన్నాయని, బంగారం పండించే భూములు ఉన్నాయని, నిత్యం మనకు ఎండిపోని జీవ నదులు ఉన్నాయని మనం చెప్పుకుంటూ ఉన్నాము. అయితే ఈ దేశంలో అసంఘటిత కార్మికులు ఎలా ఉన్నారు? అసలు వాళ్ళ జీవన స్థితిగతులు ఎలా ఉన్నాయో, ప్రభుత్వం వారికి కల్పిస్తున్న అవకాశాలను చూస్తే చాలా భయంకరమైన వాస్తవాలను మనం చూస్తున్నామని అన్నారు. అసంఘటిత రంగ కార్మికులు, మన ఇంటి పక్కన, మన ఇళ్ళల్లో పని చేసుకునేవాళ్ళు, ఇటుక బట్టీలలో పనిచేసేవారు, బీడీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు (గృహ నిర్మాణం) ఇలా 140 రంగాలలో రకరకాల పనులు చేసేవారు ఉన్నారు. కోవిడ్ మహమ్మారి వచ్చిన తర్వాత సుప్రీంకోర్టు అసలు ఈ కార్మికులు ఎవరు, వీరికి చేయవలసినది ఏమయినా ఉందా అని కేంద్రాన్ని అడిగితే, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ గారు మా దగ్గర ఆధారాలు లేవన్నారు. కరోనా మహమ్మారి సమయంలో ఈ కార్మికులు (సుమారు 10 కోట్ల మంది) పగలనక, రాత్రనక నడుచుకుంటూ, వివిధ ప్రమాదాలను ఎదుర్కొంటూ తమ ఇళ్ళకు చేరాల్సి వచ్చిన వీరి పరిస్థితి వర్ణనాతీతం. వీళ్ళ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందని అభిప్రాయపడ్డారు.

**మూడవ సెషన్లో "మహిళలు మరియు పిల్లల సంక్షేమం" అనే అంశంలో జామి రమాదేవి అధ్యక్షత వహించగా చుక్కా శామ్యూల్ అనిల్కుమార్ యం. మాతంగి హేమలత ముఖ్య వక్తలుగా ప్రసంగించారు.**

ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ జామి రమాదేవి మాట్లాడుతూ ఎంతోమంది మహిళలు సమాజంలో అత్యాచారాలకు గురి అవుతున్నారని, ఎక్కువ ఎట్రాసిటీ కేసులన్నీ కూడా మహిళల




**ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం కాలపరిమితి మరొక 10 సంవత్సరాలపాటు పొడిగించడంలో దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ చేసిన కృషిపై రూపొందించిన బుక్‌లెట్స్ ఆవిష్కరణ**

మీద జరుగుతున్నాయి అని తెలియజేశారు. సమాజంలో మహిళల పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని, మహిళా అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ఇంకా ఎంతో కృషి చేయాలని, దళిత మహిళలకు ప్రభుత్వాలు అండగా ఉండాలని తెలియజేశారు. కరోనా మహమ్మారి సమయంలో పిల్లల పరిస్థితి చూసి చలించిపోయి వారి అభివృద్ధి కొరకు అవుట్‌డోర్ లెర్నింగ్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు.

**డిబిఆర్‌సి ట్రైనింగ్ కోఆర్డినేటర్ మాతంగి హేమలత మాట్లాడుతూ** పురుషాధిక్య సమాజం లో దీర్ఘకాల లింగ అసమానతల ఫలితంగా స్త్రీ తరతరాలుగా అణచివేతకు గురిఅవుతుంది అని, ప్రస్తుత సమాజంలో స్త్రీలు, సామాజికంగా ఆర్థిక, రాజకీయ, విద్య పరంగా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని అభిప్రాయపడ్డారు. ఎక్కడా కూడా స్త్రీకి రక్షణ లేదు అని, గృహ హింస, లైంగిక వేధింపులు పెరిగిపోతున్నాయి అని అవి ఎక్కువ అవడం వలన చాలామంది స్త్రీలు ఆత్మనూన్యత భావానికి లోనుఅయ్యి ఎంతోమంది మహిళలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలియజేశారు. ఎక్కడ చూసినా దళిత స్త్రీలపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి అని అన్నారు. వీటిని అధిగమించడానికి రాజ్యాంగం, చట్టాల ద్వారా కొన్ని ప్రత్యేక హక్కులు ఇచ్చినప్పటికీ, వాటి అమలు సరిగా లేకపోవడం వల్ల మహిళలు ఎన్నో రకాల సమస్యలు ఎదుర్కొంటుంది అని తెలియజేశారు. ఏ దేశంలో అయితే స్త్రీ ఆర్థికంగా, రాజకీయంగా హక్కు కలిగి వుంటుందో ఆ దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని అని అభిప్రాయపడ్డారు.

**డిబిఆర్‌సి ప్రోగ్రాం మేనేజర్ చుక్కా శామ్యూల్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ,** దళిత, గిరిజన పిల్లలు ఎక్కువగా అనేక రకాల అణచివేతకు గురిఅవుతున్నారన్నారు. కరోనా సమయంలో బాల్య వివాహాలు, బాల కార్మికులు పెరిగిపోయాయని, తమ దృష్టికి వచ్చిన బాల్య వివాహాలను అధికారుల సహాయంతో ఎన్నో ఆపివేసి చిన్న వయసులో పెళ్ళి చేయడం వల్ల కలిగే నష్టాలను వారికి కలిగే నష్టాలను వారికి వివరించామని తెలియజేశారు. పిల్లలకు సరైన పౌష్టికాహారం అందక అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని పథకాలు చేపట్టినా పిల్లలకు సరైన పౌష్టికాహారం, నాణ్యతతో కూడిన విద్య, వైద్యం అందడం లేదు అని తెలియజేశారు. పిల్లల కోసం ప్రభుత్వాలు పోక్సో చట్టం, కార్మిక వ్యతిరేక చట్టం ఇలా ఎన్నా ఉన్నా మనం పిల్లలకు రక్షణ కల్పించలేకపోతున్నామని అన్నారు.

**చివరిగా నాల్గవ సెషన్‌లో మాల మహానాడు అధ్యక్షులు గోళ్ళ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ** మనం చేసే పని పట్ల అవగాహన లేకపోతే కుటుంబాలలో అనేక రకాల సమస్యలు వస్తాయి అని, ప్రతి ఒక్కరూ ఆవేశం, ఇగో, పెద్దల్ని గౌరవించకపోవడం అనే అంశాలకు దూరంగా ఉండాలని అన్నారు. అంబేద్కర్ కలలు కన్నరాజ్యం రావాలంటే ప్రతి ఒక్క కార్యకర్త ఐకమత్యంగా కలిసి ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. మనం ఎంచుకునే మార్గాలలో జ్ఞానాన్ని కల్గివుంటే లోపాలు సవరించుకునే అవకాశం ఉంటుంది అని అప్పుడు మనం ముందుకు వెళ్ళడం సులభతరం అవుతుంది అని తెలియజేశారు. ఎస్సి/ఎస్టీల కొరకు కేటాయించిన బడ్జెట్‌ని పల్లెల్లో ఎలా ఉపయోగించుకోవాలో అందరూ తెలుసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి 200 మంది పాల్గొన్నారు. *


దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి - డా॥ బి. ఆర్. అంబేద్కర్




## దళిత గిరిజన బడ్జెట్‌వాచ్
# పల్నాడు జిల్లా కమిటీ సమావేశం

**ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని పది సంవత్సరాల కాల పరిమితిని పెంచి జీవో ఏడు విడుదల చేసి పెంచటాన్ని స్వాగతిస్తూ ఈ చట్టాన్ని చట్ట సవరణ చేయాలని ఒక లక్ష ముప్పై వేల కోట్లు ఖర్చు చేయడం వల్ల వచ్చిన ఫలితాలను అసెంబ్లీలో శ్వేత పత్రాన్ని విడుదల చేసి ఎంత శాతం అభివృద్ధి జరిగిందో చర్చించాలని దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.** శుక్రవారం దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ పల్నాడు జిల్లా కమిటీ సమావేశం ఎన్జీఓ హోం నరసరావుపేటలో దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ జిల్లా కన్వీనర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షతన జరిగింది. అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ గురించి అసెంబ్లీలో ప్రత్యేకంగా రెండు రోజులు చర్చించి దళిత గిరిజనుల అభివృద్ధి కోసం వచ్చిన నిధులు ఖర్చు పెట్టినది మొత్తం మీద చర్చించాలని వారన్నారు. మాల మహానాడు జాతీయ నాయకులు మరియు జై భీమ్ భారత్ పార్టీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ గోదా జాన్‌పాల్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన ప్రతి రెండు నెలలకు ఒకసారి సమీక్షించి నిధులు ఎన్ని శాఖలకు వచ్చాయి ఎక్కడ ఎంత ఖర్చు చేశారు, ఒకవేళ ఖర్చు చేయకపోతే ఎందుకు ఖర్చు చేయలేదు అన్న గ్యాప్‌ను గుర్తుపట్టి వాటిని ఖర్చు చేయించాలని, అదేవిధంగా గ్రామ స్థాయిలో, మండల స్థాయిలో నిధులు పక్కదారి పట్టకుండా చూడాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల కోసం ఖర్చు చేసిన చట్టాన్ని కాలపరిమితిని తొలగించాలని దళిత గిరిజనులు సమానత్వం సాధించేంత వరకు, ఆర్థిక సాధికారత అయ్యేంత వరకు ఈ చట్టం కొనసాగించాలని దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ పల్నాడు జిల్లా కమిటీ ద్వారా భవిష్యత్తులో కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు దళిత గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేస్తామని వారన్నారు. పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు మల్లెల అశోక్ మాట్లాడుతూ జిల్లాలో దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు మానిటరింగ్ కమిటీ సభ్యుల ద్వారా నావంతు నేను తప్పకుండా ఎస్సీ ఎస్టీ వర్గాలకు అందిస్తానని ఎక్కడైతే అంటరానితనం, అత్యాచారాలు, అవమానాలు జరుగుతాయో అక్కడ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ద్వారా ఫాక్ట్ ఫైండింగ్ కమిటీగా ఎంక్వయిరీ చేసి ఎస్సీ, ఎస్టీ అణగారిన వర్గాలకు న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ మహిళా కో-ఆర్డినేటర్ మేడే వెంకటరమణ, గడ్డిపర్తి కోటిరత్నం, మాదిగ డెవలప్మెంట్ ఫోర్స్ వ్యవస్థాప అధ్యక్షులు కందుల జార్జ్, బహుజన సమాజ్‌పార్టీ నాయకుల ం చింతపల్లి శ్రీధర్, గిరిజన సంక్షేమ అభివృద్ధి నాయకులు నాగేశ్వరరావు, గుండాల మాణిక్యరావు, ఎబినైజర్, సతీష్, చిట్టిబాబు, జిల్లా వ్యాప్తంగా వివిధ సంస్థలు, సంఘాలు, ప్రజా సంఘాల, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. *



**డిబిఆర్‌సి ఆధ్వర్యంలో గుంటూరు నాయుడుపేట డంపింగ్ యార్డులోని వేస్ట్ పిక్కర్లకు బల్ల బండ్ల పంపిణీ కార్యక్రమము**

# గిరిజన మత్స్యకారులకు లైసెన్సులు, దుకాణాల కేటాయింపుకు కృషి



విజయవాడ ప్రెస్‌క్లబ్ లో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో ప్రజల నుంచి విజ్ఞాపనలను స్వీకరిస్తున్న జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రుక్మందయ్య, మత్స్యశాఖ డీడీ నాగరాజు గార్లు

**చేపలు పట్టుకునే మత్స్యకారులకు ప్రభుత్వం నుంచి గుర్తింపు కార్డులు, ఇళ్లు ఇస్తామని గిరిజన సంక్షేమ శాఖాధికారి రుక్మందయ్య హామీ ఇచ్చారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో డిబిఆర్‌సి ఆధ్వర్యంలో చేపలు పట్టుకుని జీవించే చెంచులు, యానాదులకు ప్రభుత్వ అధికారులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేశారు.** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న గిరిజన సంక్షేమ అధికారి రుక్మందయ్య, డీడీ నాగరాజు పాల్గొన్నారు. రుక్మందయ్య మాట్లాడుతూ చెంచు, యానాది కులాలవారు ఇంకా దుర్భరమైన జీవితం అనుభవిస్తున్నారని, వారి సంక్షేమం కొరకు ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఏ గుర్తింపు కార్డులు లేనివారికి తమవంతుగా అవి అందేలా కృషి చేశామని అన్నారు. మెరుగైన ఉపాధి, జీవనం కొరకు జిల్లా కలెక్టర్ గారిని కలిసి తమవంతుగా చేయవలసిన పనులు పూర్తి చేస్తామని చెప్పారు. డీడీ నాగరాజు మాట్లాడుతూ, చేపలు పట్టే ప్రతి ఒక్కరూ లైసెన్సులు పొంది ఉండాలని, లేనివారు తమని సంప్రదిస్తే అవి వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. విజయవాడలో ఉన్న చేపల మార్కెట్‌లో ఖాళీగా వున్న షాపులను వీరివచ్చేలా కృషి చేస్తామని, తద్వారా అధిక ఆదాయం పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.



డిబిఆర్‌సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ, సమాజంలో అణగారిన ప్రజలుగా ఉన్న యానాదులు, చెంచుల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి డిబిఆర్‌సి కృషి చేస్తుందని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కో-ఆర్డినేటర్ రమాదేవి మాట్లాడుతూ, ఎన్నో యేళ్ళుగా చెంచులు, యానాదులు కనీస అవసరాలు కూడా లేక దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నారని, వారి సంక్షేమం కొరకు డిబిఆర్‌సి నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఫిషరీస్ ఎ.ఎఫ్.డి.ఒ. అఖిల, శామ్యూల్ అనిల్‌కుమార్, వై.సి.ఎన్. మూర్తి, దేవలక్ష్మి, యానాది, చెంచు ప్రజలు పాల్గొన్నారు. ★



ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు, ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం - డా॥ బి. ఆర్. అంబేద్కర్

- ఫలించిన డిబిఆర్‌సి నిరంతర అడ్వకసి ప్రయత్నాలు
- వేస్ట్ పిక్కర్ల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు అంకురార్పణ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ
- సిపెట్ (CIPET) తో కలిసి రాష్ట్రవ్యాప్త అవగాహనా సదస్సులు

# వేస్ట్ పిక్కర్లకు 'సిపెట్' ద్వారా నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు

**2020 ఫిబ్రవరిలో** దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సఫాయి కర్మచారి సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న అప్పటి సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి కె. సునీత ఆ సదస్సులో పాల్గొన్న వేస్టు పిక్కర్ల ప్రతినిధులతో మాట్లాడిన ఆమె అనంతరం రూపొందించిన సాంఘిక సంక్షేమ బడ్జెట్ రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా బడ్జెట్ డాక్యుమెంట్ ర్యాగ్ పిక్కర్స్ (వేస్టు పిక్కర్లు) కు ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి పథకాల రూపకల్పనకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయింపులు జరిపి వాటిని అమలు చేయడానికి ప్రభుత్వరంగ సంస్థ అయిన విజయవాలోని సిఐపిఇటి కు బాధ్యత అప్పజెప్పారు.

CIPET ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్, డిఆర్‌డిఎ, మెప్మాల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో గుంటూరు, ఎన్టీఆర్ కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల్లో అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసింది. నెల్లూరు, గుంటూరు, ఎన్టీఆర్, అనంతపురం జిల్లాలలో డిబిఆర్‌సి ఈ కార్యక్రమాలను విజయవంతంగా చేయడానికి సహకరించింది. డిబిఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ వేస్ట్ పిక్కర్లు చదువు లేక, ఏ ఉపాధి లేక, గౌరవం లేక మనుషులుగా గుర్తించడని వేస్ట్ పిక్కర్లను సమాజంలో భాగం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అందుకు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు వేస్ట్ పిక్కర్లు పొందేలా డిబిఆర్‌సి కృషి చేస్తుందని తెలిపారు. *











# ప్రింట్ మీడియాలో డి.బి.ఆర్.సి. కార్యక్రమాలు



## వాతావరణ అనుకూలతతో పంటలు వేసుకోవాలి

## రాజుపాలెం పల్నాడు ఆంధ్రభూమి మండలం రాజుపాలెం గ్రామంలో ఎండిఓ ఆఫీస్ లో ఎస్సీ ఎస్టీ రైతులకు దళిత బహుజన రిసోర్స్ అండ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

## ఉపప్రణాళిక నిధులు కేటాయించండి

సమావేశంలో పాల్గొన్న నాయకులు

## ఉపాధి హామీ కూలీలకు మెడికల్ కిట్స్ పంపిణీ చేసిన డి బి ఆర్ సి కో ఆర్డినేటర్ చిన్నప్ప

## ఉచిత వైద్య శిబిరం

పెదకాకాని, మేజర్ న్యూస్: మండల పరిధిలోని వెనిగండ్ల బుడగ జంగాల కాలనీలో సోమవారం దళితబహుజన రిసోర్స్ సెంటర్,స్పార్క్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు ప్రోగ్రాం మేనేజర్, డిబిఆర్‌సి సిహెచ్ అనిల్‌కుమార్ తెలిపారు. ముంబై నుండి విచ్చేసిన డాక్టర్ల బృందం శ్రీనివాసరావు, షర్మిలు పేదవారికి వైద్యం అందించినట్లు తెలిపారు. ఆ కాలనీలోని పేద వారందరూ ఉచిత వైద్యం వినియోగించుకున్నట్లు తెలిపారు. అనంతరం ఉచిత మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సవిత, ప్రశాంత్, సదానంద్, లక్ష్మీ మాధవ్‌రావు, సురేష్, రవితేజ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## యర్ర లింగయ్య కాలనీలో విద్యా చైతన్య ప్రచారం

## మహిళలు నైపుణ్యాభివృద్ధిలో రాణించాలి

– సర్పంచ్ వంగల పద్మావతి

## సబ్ ప్లాన్‌ను చిత్తశుద్ధితో అమలు చేయాలి

దళిత, గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్

## ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ సమర్థంగా అమలు చేయాలి

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎస్సీ ఎస్టీ రైతులు వ్యవసాయ అభివృద్ధి పథకాలపై అవగాహన పెంచుకోవాలి

మండల వ్యవసాయ అధికారి పి. శ్రీనివాసరావు

## ప్రభుత్వ పథకాలపై అవగాహన

## సంచార జీవులకు సంక్షేమ ఫలాలు

## క్విజ్‌లో విజేతలకు సర్టిఫికెట్లు

విద్యార్థినులకు సర్టిఫికెట్లు అందజేసిన రమేష్ తదితరులు

తెనాలిరూరల్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూలులో ఇటీవల విద్యార్థినులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 7, 8, 9, 10 తరగతులకు చెందిన 40 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం స్కూలు ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినులకు సర్టిఫికెట్లను అందజేశారు. దళిత

## రైతులు భూసార పరీక్షలపై అవగాహన పెంచుకోవాలి


– మండల వ్యవసాయ అధికారి మేరమ్మ –

## ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ పొడిగింపుపై హర్షం

దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్



కులం పునాదుల మీద దేనినీ సాధించలేం.. ఒక జాతిని, నీతిని నిర్మించలేం - డా॥ బి.ఆర్. అంబేద్కర్




రిటైర్ట్ ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరి **శ్రీ కాకి మాధవరావు** గారికి
**"బాలల కోసం భారత రాజ్యాంగం"** పుస్తక ప్రతిని అందిస్తున్న డిబిఆర్‌సి ప్రతినిధులు




వేస్ట్ పిక్కర్ల సంక్షేమానికి విశేషంగా కృషి చేసిన
కృష్ణా జిల్లా గిరిజన సంక్షేమాధికారి **శ్రీ రుక్మందయ్య** గారిని సన్మానిస్తున్న డిబిఆర్‌సి ప్రతినిధులు




▲ కమ్యూనిటీ అభివృద్ధిలో భాగస్వాములైన క్షేత్రస్థాయి మహిళా నాయకులను సత్కరించి, వారికి మెమొంటోలు అందజేస్తున్న శ్రీ ఎ.ఎమ్.డి. ఇంతియాజ్, ఐ.ఎ.ఎస్., సి.ఇ.ఒ., సెర్ప్




▲ విజయవాడలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ ఢిల్లీరావు, I.A.S., విజయవాడ పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, I.P.S., గార్ల చేతుల మీదుగా డిబిఆర్‌సి చేసిన సేవలకుగాను ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న డిబిఆర్‌సి జిల్లా కో-ఆర్డినేటర్ జామి రమాదేవి


**దళిత బహుజన రిసోర్స్ సెంటర్**

డోర్.నం. 4-16-25/6, బండ్లమూడి కాంప్లెక్స్, 4వ లైను, భారత్‌పేట, అమరావతి రోడ్, గుంటూరు-522 002.

ఫోన్: 0863-2254271 | ఇ-మెయిల్: apdbrc@gmail.com